

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 22, డిసెంబర్, 2022 16 పేజీలు

## 'ఐలోని'జాతరను విజయవంతం చేయాలి



16లో..

# మళ్లీ మాస్క్.. తప్పదా?



### చాపకింద నీరులా విస్తరిస్తున్న కోవిడ్

### ఆందోళనలో ప్రజలు

### పెళ్లిళ్ల నేపథ్యంలో జాగ్రత్తలు

### తప్పనిసరి అంటున్న నిపుణులు

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్ :** చైనా, జపాన్, అమెరికా లాంటి దేశాలలో మరలా కరోనా వైరస్ విజృంభించడంతో కేంద్ర ప్రభుత్వం బుధవారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కరోనా పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో వరంగల్ జిల్లాలో కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ, మాస్కులు తప్పనిసరి ధరించి ప్రభుత్వ సూచనల మేరకు నడుచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రానున్న రెండు, మూడు నెలలు విపరీతమైన పెండ్లిళ్లు, ఆయా రకాల దావత్‌లు ఉండడంతో జన సమూహం ఎక్కువ ఉండడంతో వైరస్ వ్యాప్తి ఎక్కువగా జరిగే అవకాశం ఉండడంతో మాస్కు తప్పనిసరిగా ధరించి చేతులను శుభ్రంగా శానిటైజర్‌తో శుభ్రపర్చుకుని గుంపులు గుంపులుగా కాకుండా ఉంటే వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు దోహదపడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.



2లో..

## ఏనుమాముల పోలీస్‌స్టేషన్ ప్రారంభం



16లో..

ప్రారంభించిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త :**

వరంగల్ ఏనుమాముల ప్రాంతంలో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర గ్రామీణభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే అరూరి రమేష్, జిల్లా కలెక్టర్ డా.గోపి, పోలీస్ కమిషనర్ ఎ.వి రంగనాథ్ పాల్గొన్నారు. జానాభా విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో మామూలు పోలీస్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏనుమాముల పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జనాభా విస్తీర్ణం పెరగడంతో లా అండ్ ఆర్డర్ కు కష్టంగా ఉందని నూతనంగా ఏర్పాటు చేసిన ఏనుమాముల పోలీస్ స్టేషన్ తో ప్రజలకు సేవ చేయడం సులభతరమని అన్నారు.వరంగల్ ఏనుమాముల మార్కెట్ కి ఎంతో గొప్ప చరిత్ర ఉందని దీన్ని కాపాడటం మనందరి బాధ్యతగ స్వీకరించాలి. గతంలో ఉన్న పరిస్థితులకు ఇప్పటి పోలీస్ స్టేషన్లో పరిస్థితుల్లో ఎన్నో మార్పులు వచ్చాయని గత ప్రభుత్వాల హయాంలో పోలీసులకు కనీస వాహన సౌకర్యం లేదన్నారు.

## డేంజర్ కార్నర్‌పై కన్నేసారు....



15లో..



డేంజర్‌గా మారిన కార్నర్

**గూడూరు, ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై గూడూరు పట్టణంలోని నడి బొడ్డున ప్రమాదకరంగా మారిన మూల మలుపుపై అధికారులు ధృష్టి సారించారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా చేపట్టిన రోడ్డు వెడల్పు పనులను ఈ మూలమలుపు వద్ద అర్థాంతరంగా వదిలివేయడం

## బంధం చెరువుపై రియల్ వ్యాపారం

### చెరువు మత్తడి కింది భాగం కబ్జా

### అన్యాక్రాంతమవుతుంటే అడ్డుకట్ట లేదా?

**మహబూబాబాద్, ప్రభాతవార్త:**

అనేక సంవత్సరాలుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనే బంధం చెరువు (కురవి గేటు) కట్ట కింది భాగంతో పాటు అలుగు పోసే మత్తడి వాగు పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చదును చేసి ఫ్లాట్లుగా మారుస్తున్నారు. ఇదంతా గత కొన్ని రోజుల నుండి యథేచ్ఛగా కొనసాగుతుంది. ఇదే ప్రాంతం నుండి జిల్లా స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు నిత్యం కురవి మండల కేంద్రానికి, సాలార్ తండ సమీపంలో నిర్మాణమవుతున్న నూతన కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పోతూ ఉంటారు.



13లో..

# 'ఐలోని'జాతరను సక్సెస్ చేయాలి

**భక్తుల సౌకర్యాలకు రూ.2కోట్లు మంజూరు**

**కాకతీయుల కాలం నాటి ఆలయాన్ని కాపాడాలి**

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు**

**గ్రామాల్లో పారిశుద్ధ్యంపై శ్రద్ధ పెట్టాలి**

**జాతర నిర్వహణపై మంత్రి ఎర్రబెల్లి సమీక్ష**

**ఐనవోలు,డిసెంబర్21,ప్రభాతవార్త**

ప్రముఖ శైవక్షేత్రమైన ఐలోని శ్రీమల్లికార్జునస్వామి జాతరను విజయవంతం చేయడానికి అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని పంచాయితీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి దేవాలయంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అధ్యక్షతన 2023సంవత్సరం జాతర బ్రహ్మోత్సవాలపై వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా పంచాయితీరాజ్‌శాఖ మ ంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జాతర ఏర్పాట్లలో లోటు పాట్లు లేకుండా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మేడారం జాతర లేనందున భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. భక్తుల సౌకర్యార్ధం కోసం సీసీ రోడ్లు, శాశ్వత మరుగుదొడ్లు, అండర్ డ్రైనేజీ నిర్మాణాలకుగాను రూ.2కోట్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. తాగు నీరు, మరుగుదొడ్లు, మహిళల కోసం డ్రెస్సింగ్ రూంలు, క్యూలైన్లు, చలువ పందిళ్లు, ఇతర ఏర్పాట్లపై ప్రణాళిక బద్ధంగా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా జాతర ఉత్సవాల్లో పారిశుద్ధ్యం, శాంతిభ ద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. భక్తులకు ఎలాంటి వ్యాధులు సోకకుండా ఆలయ ప్రాంగణంలో క్లోరినేషన్, బ్లీచింగ్, మందుల సరఫరా, హెల్త్ క్యాంపుతో పాటు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. జాతర విధుల్లో ఆయా శాఖల అధికారులు నిర్ల క్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఐనవోలుకు వచ్చే ప్రధాన రహదారుల్లో రోడ్లకు ఇరువైపుల చెట్లను తొలగించి సూచిక బోర్డులు, బారికేడ్లు, మూల మలుపుల వద్ద రేడియం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసులు, ఆర్ అండ్ బి, మున్సిపాలిటీ సిబ్బంది, వైద్య సిబ్బంది శాఖల అధికారులు జాతరలో పూర్తి స్థాయిలో పని చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు, మండల ప్రజాప్రతినిధుల సమన్వయంతో పని చేస్తూ జాతర ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా రూ.60లక్షల వ్యయంతో నిర్మించిన ఆలయస్వాగత తోరణాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. అనంతరం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే ఆరూరి రమేష్, డిసిసిబి చైర్మన్ మార్నేని



రవీందర్‌రావు, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, సిపి రంగనాథ్, మున్సిపాలిటీ కమిషనర్ ప్రావీణ్యలు మల్లన్నస్వామిని దర్శించుకున్నారు. ముందుగా ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు వారిని ఆలయ సంప్రదాయం ప్రకారం ఆహ్వానించారు. ఈ సమీక్ష సమావేశంలో కుడా చైర్మన్ సుందంరాజ్, ఎంపీపీ మార్నేని మధుమతి, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, సర్పంచ్ జన్ను కుమారస్వామి, ఎంపీటీసీ కొత్తూరి కల్పన, డిసిపి వెంకటలక్ష్మి, మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, డిపిఓ జగదీశ్వర్, పిడి శ్రీనివాస్, ఆర్‌డిఓ వాసుచంద్ర, ఎంపీడీవో వెంకటరమణ, తహాశీల్దార్ రాజేష్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# అన్నివర్గాల ప్రజల అభ్యున్నతియే లక్ష్యంగా బిఆర్ఎస్

**గార్ల డిసెంబర్21 ప్రభాతవార్త:**

సర్వతమత సమ్మేళనమే తెలంగాణ రాష్ట్రమని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతియే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసిఆర్ కృషిచేస్తున్నారని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ అన్నారు. బుధవారం స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఎంపిపి మూడ్ శివాజీచౌహన్ అద్యక్షతన అర్హులైన లబ్దిదారులకు ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాధిముభారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో ఆమే ముఖ్య అతిధిగా పాల్గొని చెక్కులను పంపిణి చేశారు. అనంతరం క్రిస్మస్ పర్వధినాన్ని పురష్కరించుకొని వర్తకసంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన దుస్తుల పంపిణి కార్యక్రమంలో ఆమే పాల్గొని ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాల మేరకు క్రైస్తవులకు ఉచితంగా అందించిన దుస్తులను ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, జడ్పిటిసి జాటోత్ ఝూన్సిలక్ష్మి, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, బిఆర్ఎస్ మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, అధికారులతో కలిసి పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణలక్ష్మి, షాధిముభారక్ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తు నిరుపేద ఆడపడుచులకు పెద్దన్నగా అండగా నిలుస్తున్నారన్నారు. సర్వమత సమ్మేళనంగా రాష్ట్రంలో ప్రతియేటా దసర పండుగకు హిందువులకు చీరలను, రంజాన్ పర్వధినాన ముస్లీం సహోదరులకు తోఫా, క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులకు నూతన దుస్తులను పంపిణి చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేస్తున్నారని సూచించారు. క్రిస్మస్ పండుగను చర్చీలో ప్రార్ధనలు చేసి కుటుంబసభ్యులతో ప ండుగను ఆనందంగా జరుపుకోవాలని, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి ఝూటోత్, ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, సర్పంచుల సంఘం మండల అద్యక్షులు భూక్య మోతిలాల్, పార్టి మండల అద్యక్షులు, పిఏసిఎస్ వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, మండల రైతుబంధు సమితి అద్యక్షులు, పార్టి మండల ప్రధానకార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, తహాశీల్దార్ రాము, ఎంపిడిఓ రవీందర్, క్రైస్తవమత పెద్దలు, ఫాస్టర్లు జోసఫ్, అధికారులు, తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి**

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త:**

గతంలో ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే అములు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయ సారధి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ప్రజల సమస్యలను పరిష్కారం కోసం సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్ధారు కార్యాలయంలో తహశీల్ధారు నాగభవానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో కేసీఆర్ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకుండా ఎప్పటికప్పుడు జాప్యం చేస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు దశల వారిగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి. అజయ్ సారధి రెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, తండ సందీప్, లింగ్య నాయక్, చిరంజీవి, శంకర్, ప్రసాద్, శ్రీను, రాణి, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

**రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల డిప్యూటి జనరల్ సెక్రటరీ సీతారాం**

**మరిపెడ, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

విశ్రాంత ఉద్యోగులు ఐక్యతగా పోరాడి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని రాష్ట్ర విశ్రాంతి ఉద్యోగుల డిప్యూటి జనరల్ సెక్రటరీ సీతారాం అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని పెన్షనర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

పెన్షనర్ల పితామహుడు నతార చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు సేవలందించిన విశ్రాంత ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల మండలాధ్యక్షులు అశోక్ రెడ్డి, వీరయ్య, నర్సిరెడ్డి, రామ్మూర్తి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మాస్కు తప్పదా!

(మొదటి పేజీ తరువాయి..)

మొన్నటి వరకు జనాలకు భయం గుప్పిట్లో పెట్టిన కరోనా గురించి అందరికీ తెలిసిందే. జిల్లాలో డిసెంబర్ 20వ తేదీ వరకు ఒక్క పాజిటివ్ కేసు కూడా నమోదు కాలేదని జిల్లా వైద్యాధికారులు తెలిపారు. చైనాలో కరోనా రోజు రోజుకు పెరిగి పోతుంది. వారం రోజులలో లక్షల కొద్ది కేసులు చైనాలో పెరగడంతో ఈ నవంబర్, డిసెంబర్ నెలల్లోనే కరోనా కేసులు పెరిగాయి. వైరస్ వెలుగులోకి వచ్చిన తరువాత ప్రతిసారీ ఈ నెలల్లోనే వ్యాప్తి కనిపిస్తుంది. గతేడాది వెలుగులోకి వచ్చిన ఒమిక్రాన్ వేరియెంట్ కూడా ఈ సమయంలోనే భారత్‌లో కేసులు పెరిగాయి. ఈ మేరకు ప్రస్తుతం చైనాలో పెరుగుతున్న కేసులు భారతదేశానికి కూడా కొత్త ముప్పుగా మారతాయా అనే ప్రశ్న తలెత్తుతుంది. భారత్‌లో కరోనా లెక్కలను పరిశీలిస్తే గత 24 గంటల్లో 408 కేసులు నమోదయ్యాయి. గత కొన్ని రోజులుగా దేశంలో కోవిడ్ కేసులు అత్యల్ప స్థాయిలో ఉన్నాయి. దేశంలోన్ని అన్ని రాష్ట్రాల్లో పరిస్థితులు అదుపులో ఉన్నాయి. ఈ వైరస్ కారణంగా మరణాలు లేవు. ఆసుపత్రిలో చేరే వారు కూడా భారీగా తగ్గారు. యాక్టివ్ కేసులు కూడా 6 వేలలోపు తగ్గాయి. పాజిటివిటీ రేటు తగ్గుతుంది. కొత్త వేరియంటేషన్లు గుర్తించేందుకు టెస్టులు నిర్వహించాలని నిపుణులు కోరుతున్నారు. ఒమిక్రాన్ కొత్త రూపాంతరం ఉనికి పెద్దగా కనిపించడం లేదు. దేశంలో కోవిడ్ అంటువ్యాధి దశలో ఉందని, పెళ్లిళ్ల సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ చెబుతున్నారు. రానున్న రోజుల్లో దేశంలో భారీగా పెళ్లిళ్లు జరగనున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధులతో భాదపడుతున్న వారు జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. చైనాలో కొత్త వేరియెంట్ రిపోర్టు వచ్చి ఉంటే దాని వల్ల కేసులు పెరిగేవి. ఇతర దేశాలలో కూడా ప్రమాదం ఉండవచ్చు. కానీ ప్రస్తుతానికి అలాంటి అవకాశం లేదు. అందుకే చైనాలో పెరుగుతున్న కేసుల దృష్ట్యా భయపడాల్సిన అవసరం లేదు. ఏది ఏమైనా కూడా స్వీయ జాగ్రత్తలు పాటించాలని అధికారులు చెబుతున్నారు. రానున్న రెండు నెలల్లో పెళ్లిల్లు, దావతలు ఉన్న నేపథ్యంలో అందరూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# వివాహ వేడుకకు తూర్పు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త**



గ్రేటర్ హైదరాబాద్‌లోని ప్రముఖ ఎన్‌ఆర్‌ఐ మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ ఎంఏకే ఇన్ఫ్రాటెక్ ఆక్టివిస్ట్ మహ్మద్ ఖలీల్ తన ప్రథమ కుమార్తె వివాహ మహోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వివాహ మహోత్సవ పత్రికను అందించి వివాహ వేడుకలకు కుటుంబ సమేతంగా రావాలని ఆత్మీయంగా ఆహ్వానించడం జరిగింది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కార్పోరేటర్



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని దేశాయ్‌పేట్ ఓ ప్రైవేట్ హాల్‌లో బుధవారం జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి 13 డివిజన్ కార్పోరేటర్ సురేష్ కుమార్‌జోషి, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రముఖులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

**కురవి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

గిరిజన సంఘం మండల నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బానోత్ దేవానాయక్, కార్యదర్శిగా మాలోత్ కిషన్ నాయక్‌తో పాటు 18 మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల కొరకు పోరాటాలు చేస్తామని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని, తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

# జ్యోతినగర్‌లో దొంగల బీభత్సం..

**-12తులాల బంగారం 2తులాల వెండి**
**- 50వేల నగదు చోరీ**

**జనగామ, డిసెంబరు21 (ప్రభాతవార్త) :** జనగామ జిల్లాకేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. ఈసంఘటనకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ-హైదరాబాద్ రోడ్డులోగల జ్యోతినగర్‌లో నివాసం ఉంటున్న నకీర్త సిద్దులు తన ఇంటికి తాళంవేసి సొంత గ్రామానికి వెళ్లారు. ఇది గమనించిన దొంగలు సిద్దులు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోని వస్తువులను చిందరవందర చేసి బీరువాలో దాచుకున్న 12తులాల బంగారం, రెండు తులాల వెండితో పాటు 50వేల నగదు దోచుకెళ్లారని, అలాగే పక్కనే ఉన్న సివిల్ కాంట్రాక్టర్ ఇంట్లో 25వేల విలువగల మద్యంసీసాలను దొంగిలించుకుని వెళ్లినట్లు తెలిపారు. ఈఘటనపై సమాచారం అందుకున్న జనగామ సిఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ సంఘటన స్థలానికి చేరుకుని వరంగల్ క్లూస్‌టీంని రప్పించి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. ఘటనస్థలానికి డీసీపీ సీతారాం చేరుకుని దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించి ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి త్వరగా దొంగలను పట్టుకోని బాధితులకు న్యాయం చేస్తామని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రఘుపతి, వరంగల్ నుంచి క్లూస్‌టీం, క్రైం కానిస్టేబుళ్లు మహేష్, కర్ణాకర్, రామన్న ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

**ఖానాపురం, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)** ఆటో కారు ఢీకొని ప్రమాదవశాత్తు ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని బుధరావుపేట సమీపంలో సంగెం కాల్వ వద్ద చోటుచేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం నర్సంపేటల నుండి మహబూబాబాద్‌కు వెళుతున్న ఆటో మహబూబాబాద్ నుండి నర్సంపేటకు వస్తున్న కారును ఆటో డ్రైవర్‌కు ఎదురుంగా ఉన్న ధాన్యం రాశులు కనపడకపోవడంతో ధాన్యం రాశిని తప్పించబోయి అటుగా వస్తున్న కారును వేగంతో ఢీకొట్టింది. ఆటో డ్రైవర్‌కు చంద్రశేఖర్‌కు తీవ్ర గాయాలు కావడంతో పోలీసు వాహనంలోని నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు.



## మొబైల్ టిఫిన్ సెంటర్ వాహనాల పంపిణీ

**భూపాలపల్లి, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో లబ్ధిదారులకు మొబైల్ టిఫిన్ సెంటర్ వాహనాలను జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా బుధవారం పంపిణీ చేశారు. ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, ఎస్సీ కార్పోరేషన్ జనరల్ మేనేజర్ ఉషశ్రీ ఆధ్వర్యంలో వాహనాలను అందజేయటం జరిగింది. అందులో కాటారం శాఖ ద్వారా 8, తాడిచర్ల శాఖ ద్వారా 3 మొబైల్ టిఫిన్ సెంటర్‌లు ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జడ్పీ సీఈఓ శోభారాణి, జిల్లా సంక్షేమాధికారి సామ్యూల్, కాటారం శాఖ మేనేజర్ హరిరామ్ నాయక్, తాడిచర్ల శాఖ మేనేజర్ వెంకట్రాజం పాల్గొన్నారు.

## కేసిఆర్ కిట్ల పంపిణీ

**మొగుళ్లపల్లి, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)** ప్రభుత్వం గ్రామీణ వైద్యానికి పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ ఆసుపత్రులలో నిష్ణాతులైన వైద్య సిబ్బందిని నియమిస్తుందని, వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపిపి యారసుజాత సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్‌ను ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు డాక్టర్ జయపాల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమన్, ఎంపిడిఓ కృష్ణవేణి, సర్పంచ్ మోటె ధర్మారావు, ఎంపిటిసి ఎర్రబెల్లి వనితపున్నంచందర్‌రావు, సిహెచ్ఓ వెంకటస్వామి, సూపర్‌వైజర్ దయామని, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఏఎన్ఎం శ్రీలత పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**చిట్యాల, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)** సీఎం కేసిఆర్ నూతనంగా గర్భిణీలకు అందిస్తున్న న్యూట్రిషన్ కిట్‌లను బుధవారం చిట్యాల మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రిలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంకు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జీడి తిరుపతి అధ్యక్షత వహించగా ఎంపిపి దావు వినోదవీరారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల రవీందర్, కో ఆప్షన్ మెంబర్ రాజ్‌మహ్మద్, వైద్యులు శ్రీకాంత్, ప్రవళిక, సంతోష్, హెడ్ నర్స్ విజయకుమారి, స్టాఫ్ నర్స్ సునిత, డాటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనాద్, సూపర్‌వైజర్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## దుస్తులు పంపిణీ

**పాలకుర్తి, డిసెంబరు21 (ప్రభాతవార్త) :** సీఎం కేసీఆర్ అన్నిమతాలకు పండుగలకు కానుకగా దుస్తులు అందచేస్తున్నారని ఎంపీపీ నల్లనాగిరెడ్డి అన్నారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పండుగలకు ప్రత్యేక గుర్తింపునిస్తూ అన్నిమతాల వారికి పండుగ కానుక అందచేస్తున్నారని ఆయన చెప్పారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం నియోజకవర్గంలోని క్రైస్తవులకు మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి దయాకర్‌రావు చేతులమీదుగా దుస్తులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని క్రైస్తవులు తరలిరావాలని ఆయన తెలిపారు. సమావేశంలో తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీవో అశోక్‌కుమార్, సర్పంచ్ వి.యాకాంతరావు, సొసైటీ ఛైర్మన్‌లు అశోక్‌రెడ్డి, మైసిరెడినడ, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యుడు జరుపుల బాలునాయక్, కటారి పాపారావు పాల్గొన్నారు.

## పొద్దాడు చెట్టుకు ముంజగెలలు



**ఖానాపురం, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)** పొద్దాడు చెట్టుకు ముంజకాయలు కాసి మండల ప్రజలంతా ఆశ్చర్య పోయేటట్లు ఉన్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సాధారణంగా తాటిచెట్లల్లో పొద్దాడు చెట్టు(మొగ తాడిచెట్టు) వరుపుదాడు చెట్టు(ఆడచెట్టు) ఉంటాయి. పొద్దాడు చెట్టు నుంచి కల్లు మాత్రమే రావడం జరుగుతుంది. వరుపుదాడు చెట్టుకు ముంజకాయలు కాయడం జరుగుతుంది. కాని మండల కేంద్రానికి చెందిన పుల్లూరి ఎల్లగౌడ్ కల్లుగీత కార్మికుడికి చెందిన పొద్దాడు తాడిచెట్టు ముంజకాయలు కూడా కాయడంతో ఏంటి ఆశ్చర్యమని ప్రజలందరు ఆశ్చర్యంగా తాడిచెట్టును చూస్తున్నారు.

### ఛలో ఖమ్మంకు తరలిన టిడిపి శ్రేణులు

**ఖానాపురం, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)** తెలుగు దేశం పార్టీ ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మండల తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ ఒక ఎంపి ఎమ్మెల్యే ఒక ఎంపి ఎవరు లేకుండా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ అని కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, గాంధీ, సుబ్బారావు, సాంబశేఖర్, స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పది లీటర్ల గుడుంబా పట్టివేత

**చిట్యాల, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)** మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన ఆరెల్లి యోగానందం అనే వ్యక్తి గుడంబా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు. పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో యోగానందం అనే వ్యక్తి 10 లీటర్ల గుడంబాను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ తనిఖీలో ఏఎస్ఐ వీరారెడ్డి, లాల్‌సింగ్, వీరన్న పాల్గొన్నారు.

## పశుసంపదను పెంపొందించుకోవాలి

**దుగ్గొండి, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)** రైతులు పశు సంపదను పెంపొందించుకోవాలని విజయడైరి జిల్లా అధ్యక్షుడు ఐరుకు దేవేందర్‌రావు అన్నారు. మండలంలోని గుడ్డెల్లులపల్లి గ్రామంలో బుధవారం విజయడైరి వరంగల్ పశుసందర్శక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పశువులపై అవగాహన కల్పించారు. డా.రఘుబాబు మట్లాడుతూ రైతులు మేలు జాతి దూడెలను పొందాలన్నారు. ప్రభుత్వం తరుపున కృత్రిమ గర్భ దారణ ద్వారా కేవలం ఆడ దూడలు మాత్రమే పుట్టే శమన్ అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు పశువులను చాలా జాగ్రత్తగా పెంచుకోవాలన్నారు. అనంతరం పశువులకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమ, ఉపసర్పంచ్ జంగిలి రవి, ప్రదీప్, పశువైద్యాధికారులు రామ్మోహన్, బాలాజీ, శారద, గోపాలమిత్ర, సూపర్‌వైజర్ ఎండి. జహంగీర్, రాజ్‌కుమార్, లవకుమార్, బుచ్చయ్య, యాదయ్య, కుమారస్వామి, ప్రసాద్, మధుకర్, ప్రసాద్, నర్సింహా, బిక్షపతి, సుధాకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## కరాటెతో ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకోవాలి

**దుగ్గొండి, డిసెంబర్ 21, (ప్రభాతవార్త)** కరాటెతో ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించుకోవాలని స్థానిక ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం స్పార్కు టెక్నో పాఠశాలలో బుధవారం కరాటేలో పోతరాజు క్రిషిక, తేజావత్ రాకేష్ గోల్డ్ మెడల్ సాధించారు. బోయిని శ్రావణి ఆరెల్లి దివ్యవాణి పోతరాజు అఖిల్, బొటికె అక్షత్రరాజ్, సాయి, పూర్వేలు సిల్వర్ మెడల్ సాధించారు. ఈ నెల 18న ఖమ్మం జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుడ్యం పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పోతరాజు రవి, ప్రిన్సిపాల్ పోతరాజు అనిత, కరాటే మాస్టర్ కుమారస్వామి, బిక్షపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కృష్ణారెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరనిలోటు



**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు21 (ప్రభాతవార్త) :** సీపీఎం పార్టీ జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యరాలు ఐద్వా రాష్ట్ర నాయకురాలు ఇర్రి అహల్య ఇర్రి పెద్దకుమారుడు కృష్ణారెడ్డి(47) గుండెపోటుతో మృతిచెందాడు. స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం గ్రామానికిచెందిన కృష్ణారెడ్డి జనగామ నియోజకవర్గంలోని తరిగొప్పుల మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. కృష్ణారెడ్డి గత కొన్నేళ్లుగా జనగామ జిల్లాకేంద్రంలో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతిచెందగా అతని భౌతికకాయాన్ని సొంత గ్రామమైన ఇప్పగూడెం గ్రామానికి తీసుకవచ్చారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఇప్పగూడెం గ్రామం చేరుకుని కృష్ణారెడ్డి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణారెడ్డి మృతి చాలాబాధాకరమని అతని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ ఆయన మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీసభ్యులు బూడిద గోపి, చందునాయక్, కొడెపాక యాకయ్య, గట్ల మల్లారెడ్డి, పల్లెరుల లలిత, చీర రజిత, బొట్ల శ్రావణ్, గ్రామనాయకులు పాల్గొన్నారు.

# పరకాల వార్త

# అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి బహుజనులను అవమానపర్చడమే

**-కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్**

**-విగ్రహాల ఏర్పాటులో ఉన్న శ్రద్ధ అభివృద్ధిలో లేదు..**

**-చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిలో పోటీపడాలని హితవు**

*కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



మహదేవపూర్ మండలంలోని అన్నారం మూలమలుపు వద్ద గల మాజీ శాసనసబాధిపతి, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు స్మారక స్థూపం వద్ద రాత్రికిరాత్రే అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టడం జరైంది కాదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్ అన్నారు. బుధవారం కాటారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెల్లనివ్వకుండా దొంగ రాత్రి వేళలలో మహనీయుని విగ్రహాన్ని నెలకోల్పి రాజకీయం చేయడం సిగ్గు చేటని అన్నారు. విగ్రహల ఏర్పాటులో ఉన్న కోట్లాట ప్రజాసంక్షేమంపై ఏమాత్రం లేదన్నారు. శ్రీధర్‌బాబుకు ప్రజల్లో ఉన్న ఆదరాభిమానాలను చూసి ఓర్వలేకనే అధికార పార్టీ నాయకులు వారి అనుచరులతో నీతిమాలిన చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అయినటువంటి మహనీయుడు డా.బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధరాత్రి వేళల్లో అటవీ ప్రాంతంలో నెలకొల్పి అంబేద్కర్‌ను బడుగుబలహీన వర్గాలను అవమానపరిచినట్లే అవుతుందని అన్నారు. విగ్రహాలు పెట్టడంతో తెలంగాణ అభివృద్ధి కాదని, ఏమైనా చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిలో పోటీపడాలని హితవు పలికారు. ఈసమావేశంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య, టీపీసీసీ మహిళా విభాగం కార్యదర్శి అంగోత్ సుగుణ, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, నాయకులు దుర్గం రాజబాపు,బండారి శ్రీధర్, ఆకుదారి ప్రభాకర్, బుర్రి రాజేష్, కుమ్మరి అశోక్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు గణితం పట్ల పట్టు సాధించాలి

*రాయపర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



విద్యార్థులు బాల్య దిశ నుండి గణితం పట్ల పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్‌ను పొందవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర ఉమాదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నేడు జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అజ్మీర ఉమాదేవి, గణిత శాస్త్ర ఉపాధ్యాఉలు శివపురం వీరభద్ర శర్మ ఆధ్వర్యంలో పిల్లలకు నిత్య జీవితంలో గణితం యొక్క ప్రాముఖ్యతను వివరించడం కోసం డ్రాయింగ్ పోటీ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావుల భాస్కర్‌రావు, గుగులోతు సునీత, మారం రోజారాని, గాండ్ల మమత, నవమణి, పోలేపాక స్వర్ణ, సిఆర్పి దేవేందర్, కోలా ప్రభాకర్, శోభారాణి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాయపర్తికి మంత్రి ఎర్రబెల్లి

*రాయపర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



నేడు రాయపర్తికి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రానున్నట్లు ఎంపిపి జినుగు అనిమిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని చర్చి ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు అందజేస్తున్న గిఫ్ట్ ప్యాకెట్‌ల పంపిణి కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొరని తెలిపారు. కార్యక్రమ సభ స్థలాన్ని ఆయన పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి క్రిస్టయన్ మతస్తులు, మండల పార్టీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మదు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి నయీమ్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, ఆర్ఐ చంద్రమోహన్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, స్థానిక ఫాస్టర్ విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

*రాయపర్తి, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవల వివాహాలైన గూబ్బెటతండ, జేతురాంతండా, పెరికేడ్, బాలాజీతండా గ్రామాలకు చెందిన లబ్ధిదారులను గుగులోతు మంజుల గుగులోతు కాంతి, నేతావత్ చిల్కి జటోతు బోడి, భూక్య కిషన్‌లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరు అయిన 100116 చెక్కులను ఎంపిపి జినుగు అనిమిరెడ్డిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ పంపిణి చేశారు. మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్‌చందర్, మండల పారీ్టి ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోతు జాజునాయక్, పెరికేడు సర్పంచ్ చిన్నాల తారశ్రీ, రాజబాబు, నాయకులు, హనుమానాయక్, పాల్గొన్నారు.

## పిఏసిఎస్ నిర్మాణ పనులను అడ్డుకున్న ప్రజాసంఘాలు

**-మండల అధికారులకు వినతి అందజేత**

*మహముత్తారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*




మహముత్తారం మండలకేంద్రంలో నిర్మిస్తున్న పిఏసిఎస్ నిర్మాణ పనులను ప్రజాసంఘాల నాయకులు బుధవారం అడ్డుకున్నారు. పిఏసిఎస్ గోదాం కార్యాలయ నిర్మాణాన్ని చేపటట్డం మూలంగా విద్యార్థులు, క్రీడాభిమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా పిఏసిఎస్ గోదాం కార్యాలయ నిర్మాణ పనులను వెంటనే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, యంపిఓ యం.మల్లికార్జున రెడ్డిలకు వినతి పత్రాన్ని అందజేశారు. జెడ్పీటీసీ శారధ, ఎంపిపి రత్నం సుబద్ర, ములుగుపల్లి ఎంపిటీసీ పుట్టపాక రాధ, కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య, పిఏసిఎస్ మాజీ చైర్మన్ రాజమౌళి, ఉపసర్పంచ్ మధూకర్, రాజయ్య సంపూర్ణ మద్ధతు తెలియజేశారు. ఆందోళన చేపట్టిన ప్రజాసంఘాల నాయకులు డివైఎఫ్ఐ జిల్లా కార్యరద్శి ఆత్కూరి శ్రీకాంత్, పోలం రాజేందర్, దయ్యం వినోద్, నాయకులు మానేటి బాపు, రఘు, రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్, తుడుందెబ్బ వర్కింగ్ ప్రసిడెంట్ గొర్గె కిరణ్ కుమార్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య, మాలమహనాడు జిల్లా అధ్యక్షుడు పక్కల రాజబాబు, బిజైవైఎం మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర నవీన్, యువసేన యూత్ కార్యదర్శి కబడ్డి శంకర్, రమేష్,తలారి బాపు, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు న్యూట్రీషన్ కిట్ల పంపిణీ చేసిన ఎంపిపి

*మల్హర్‌రావు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

గర్భిణీ స్త్రీలలో పోషాకాహారలోపం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన న్యూట్రీషన్ కిట్లను బుధవారం తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు చేతుల మీదుగా గర్భిణీలకు అందజేశారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ..గర్భినీలకు కేసిఆర్ కిట్ అందజేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం కేసిఆర్ కిట్ల నగదు ప్రోత్సాహం నిధుల కొరతతో బిడ్డకు జన్మనిచ్చి ఏండ్లు గడుస్తున్నా వారి ఖాతాల్లో నగదు జమకావడం లేదని, ఎన్నికల ముందు మో పథకం న్యూట్రీషన్ పేరుతో గర్భిణులను మోసం చేయకుండా పక్కాగా జిల్లాలోని గర్భిణీలకు ఈపథకాన్ని అమలు చేయాలన్నారు. న్యూట్రీషన్ కిట్లతో గర్భిణీలతో పాటు శిశు ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని, ప్రతి గర్భిణీ తప్పనిసరిగా వాడి రోగ నిరోధకశక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నర్సింహమూర్తి, ఎంపిఓ విక్రమ్, వైద్యాధికారి దీపక్, ఆయూష్ వైద్యులు రాజు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

## పంచాయతీ సిబ్బందితో వెట్టిచాకిరి అవాస్తవం

**-నిధుల దుర్వినియోగం జరుగలేదు**

**-తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ**

*మల్హర్‌రావు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకున్నట్లు తప్పుడు వీడియోలు చిత్రీకరించి తమపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అని తాడిచర్ల సర్పంచ్ సుంకరి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలకేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడారు. ఈనెల 18న నర్సరీలో పంచాయతీ ట్రాక్టర్‌తో పని చేసిన అనంతరం ట్రాక్టర్‌ను శుభ్రం చేయమని డ్రైవర్ ఆదేశించడంతో పంచాయతీ కార్యాలయంలో నీటి వసతి లేక కార్మికుడు గడ్డం స్వామి తన ఇంటి వద్ద పాత డస్ట్ గుడ్డతో శుభ్రం చేసిన అనంతరం డస్ట్ గుడ్డను కడుగుతుంటే కొందరూ రహస్యంగా వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ అసత్య ఆరోపణలు చేయడం పనికి మాలిన చర్య అన్నారు. తనపై కొందరూ వార్డు సభ్యులు పంచాయతీ నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఉన్నతాధికారులకు తప్పుడు ఫిర్యాదు చేసినట్లు ఆరోపించారు. గ్రామాభివృద్ధిలో అవినీతికి ఎలాంటి ఆస్కారం లేదన్నారు. అభివృద్ధి పనుల్లో బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది ఎవరో త్వరలో ఆధారాలతో బయట పెడతామని హెచ్చరించారు. నిధులపై గగ్గోలు పెడుతున్న చెక్ పవర్ ఉపసర్పంచ్ తన సంతకం లేకుండా చెక్కులు ఎలా డ్రా చేస్తున్నామో చెప్పాలన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం మానుకొని గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు.

## సర్పంచ్ ఇంటిలో పనులు చేయలేదు

**-పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు**

*మల్హర్‌రావు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



సర్పంచ్ ఇంటిలో తాము బట్టలు, ఇంటి పనులు చేసినట్లు తప్పుడు వీడియోలు తీసి మమ్ములను మనోవేదనకు గురి చేస్తున్నారని పంచాయతీ కార్మికులు గడ్డం స్వామి, రాజయ్య, సమ్మక్క, లాజర్ తదితరులు ఆవేనద వ్యక్తం చేశారు. బుధవారం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు విలేకరుల ఎదుట మాట్లాడారు. పంచాయతీ ట్రాక్టర్‌ను శుభ్రం చేయమని డ్రైవర్ చెప్పడంతో పాత గుడ్డతో ట్రాక్టర్‌ను శుభ్రపరిచి పాత గుడ్డను నీటిలో పిండేస్తున్న క్రమంలో రహస్యంగా వీడియో తీసి సర్పంచ్ ఇంటిలో పనులు చేసినట్లు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సూచించిన ప్రకారం గ్రామంలోని వివిధ వార్డుల్లో నెలకొన్ని పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామే కానీ సర్పంచ్ ఇంటిలో ఇంటి పనులు బట్టలు తదితర పనులు చేసినట్లు తప్పుడు వీడియోలు తీసి ఆరోపణలు చేయడంలో ఎలాంటి నిజం లేదని అన్నారు. పంచాయతీ కార్మికలుపై ఇలాంటి ఆరోపణలతో ఆవేదనకు గురి చేయవద్దని వేడుకున్నారు.

# గంగిరేణిగూడెంలో కలకలం సృష్టిస్తున్న కల్తీపెట్రోల్..!

**◆కల్తీపెట్రోల్‌తో అల్లాడుతున్న వాహనదారులు**

**◆దిక్కున్నచోట చెప్పుకోండంటూ యాజమాన్యం హూంకరింపులు**



**శాయంపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త :**
ఒకవైపు పెరుగుతున్న పెట్రో ధరలతో వాహనదారులు అల్లాడు తుంటే మరోవైపు కల్తీ పెట్రోల్‌తో దోపిడీకి పాల్పడుతున్నాయి కొన్ని పెట్రోల్‌బంక్‌లు. శాయంపేట మండలం గంగిరేణి గూడెం గ్రామం లో కల్తీపెట్రోల్ కలకలం రేపింది. కల్తీపెట్రోల్‌తో వాహనదారులతో చెలగాటం ఆడుతోంది ఇండియన్ పెట్రోల్ బంక్. గ్రామంలో ఉన్న బంకులో పదేపదే పెట్రోల్ కల్తీ జరుగుతుందని అంటున్నారు వా హనదారులు. పెట్రోల్ పోయిం చుకున్న తరువాత బండి ఆగి పోవడంతో కల్తీ భాగోతం బయటపడిందంటున్నారు బాధి తులు. ఐతే ఇది మొదటిసారి కాదని, బాధితుడు గతంలోనూ పెట్రోల్‌లో కల్తీ జరిగిందని, నీళ్ల కలిపి అమ్ముతున్నారని ఆరోపిం చారు. లీటర్ పెట్రోల్‌పై నలబై శాతం నీళ్లే ఉంటున్నాయంటున్నారు బాధితులు. కల్తీపెట్రోల్‌ను బాటిల్ లో నింపుకొచ్చి బంక్ సిబ్బందితో ఆందోళనకు దిగారు బాధితులు. ఐతే బంక్ మేనేజర్‌తోపాటు సిబ ్బంది ఎదురుదాడికి దిగారు. దురు సుగా ప్రవర్తించడంతోపాటు మీ దిక్కున్న చోట చెప్పుకోండని బెదిరిం చారని బాధితులు ఆరోపించారు. ఈపెట్రోల్‌బంక్‌లో కల్తీజరిగిందని, చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. కల్తీ పెట్రోల్‌తో వాహనదారులతో చెలగాటం ఆడు తున్నారని వారు వాపోయారు. పెట్రోల్, డీజిల్‌తోపాటు నీళ్ల కలిసి వస్తున్నాయని వాటివల్ల తమ వాహనాలు మధ్యలోనే ఆగిపోతు న్నాయని వారు ఆరోపిస్తున్నారు. గంగిరేణిగూడెంలో నూతనంగా వెలిసిన ఇండియన్ పెట్రోల్‌బంక్ వద్ద ఆందోళనకు దిగారు. నీళ్ల కలిసిన పెట్రోల్ బాటిళ్లను బాధి తులు చూపించారు. వందరూ పాయల పెట్రోల్ పోయించుకుని కొద్దిదూరం వెళ్లగానే బండి ఆగిపో యిందని, ట్యాంక్‌లోని పెట్రోల్ తీసి బాటిల్‌లో పోసి చూస్తే నీళ్ల కనిపించాయని వెళ్లి బంక్ సిబ్బందిని నిలదీసినట్లు తెలిపారు. కల్తీపెట్రోల్ అమ్ముతున్న బంక్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.




## పోలీస్ ఛాంపియన్ షిప్ అవార్డును అందుకున్న ఏఎస్ఐ



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ఏఎస్ఐగా విధులు నిర్వ హిస్తున్న పూజారి రమేష్ బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్ల రాధకృష్ణ చేతుల మీదుగా హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అవార్డు అందుకున్నారు. పోలీసు డిపార్టుమెంట్‌లో అనేక మందికి యోగా మాస్టర్‌గా ఫిట్‌నెస్ మెళకువలు నేర్పిస్తూ అందరి హృదయాల్లో స్థానం సంపాదించినది గుర్తించి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఇంతుకు ముందు పోలీస్ ఛాంపియన్ షిప్ అవార్డును పొందారు. సిల్వర్ మెడల్ కూడా గెలిచారు. ఈ అవార్డును ఆరవ రాష్ట్ర కనఫర్నేస్. ఈ అవార్డుకు బదే వెంకటేష్, రాష్ట్ర సెలక్షన్ కమిటీ మెంబర్ సిఫారస్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మల్లగుల్ల మల్లేష్, గౌతం, జాతీయ మహిళా కోఆర్డినేటర్ విజయ, లలిత తదితరులు సమక్షంలో అవార్డును అందుకున్నారు.

## ఎస్ఎఫ్‌సీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని ధర్నా



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 ప్రభాతవార్త :**
కేయూలో బుధ వారం ఎస్ఎఫ్‌సీ వి ద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలని కేయూ విద్యార్థి సం ఘాల ఆధ్వర్యంలో సెకండ్ గేట్ నుంచి పరిపాలన భవనం వరకు భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించి పరిపాలన భవనం ముందు బైఠాయించి ధర్నా చేశారు. అప్ప టికీ వీసీ, రిజిస్ట్రార్‌లు స్పందించకపోవడంతో పోలీసులను తోసుకుని రిజి స్ట్రార్ చాంబర్‌లోకి విద్యార్థులు ప్రవేశించాఉ. అనంతరం తిరిగి రెండు గంటలపాటు చాంబర్‌లో ధర్నా చేశారు. స్పందించిన రిజిస్ట్రార్ విద్యా ర్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ గతం లో ఉన్న హాస్టల్ వసతి ఇప్పుడు ఎందుకు లేదని ప్రశ్నించారు. యూని వర్శిటీ ఫీజులు ఇష్టానుసారం పెంచి హాస్టల్ వసతి కల్పించకపోవడం వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. వెంటనే యూనివర్శిటీలో అడ్మిషన్ పొందిన ప్రతీవిద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలని లేనియెడల ఎస్ఎఫ్‌సీ విద్యార్థులందరికి హాస్టల్ వసతి కల్పించేంత వరకు తరగతులు బహిష్కరించి యూనివర్శిటీ బంద్‌కు పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ వేణు, హతిరాం, బీఎస్ఎఫ్ కల్లెపల్లి ప్రశాంత్, ఎస్ఎస్ఎఫ్ శివ, టీవీవీ గణేస్ సంఘాల నాయకులు నవీన్, స్టాలిన్, అఫ్రోజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ అధ్యాపకులు డాక్టర్ బాలరాజుకు ఎక్స్‌గ్రేషియా అందచేత



**ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 21 ప్రభాతవార్త :**
కేయూలో గత 26సంవత్సరాల నుంచి కాంట్రాక్టు అధ్యాపకులుగా పని చేస్తున్న డాక్టర్ బాలరాజు కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ డిపార్ట్ మెంట్‌లో పనిచేస్తు ఇటీవల పదవి విరమణ పొందిన సందర్భంగా బుధవారం కేయూ రిజిస్టార్ అయిన ప్రొఫెర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఎక్స్‌గ్రేషియా రూ.5లక్షలు ఆర్డర్‌కాపీని అందచేశారు. ఈ కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, జనరల్ సెక్రటరీ ఆర్డీప్రసాద్ పాల్గొన్నారు.

## తీగల శుభకు వీవీఆర్ రెసిడెన్సికాలనీ వాసుల సన్మానం



**పోచమ్మ మైదాన్, డిసెంబరు 21 ప్రభాతవార్త :**
తీగల శుభకు స్వామి వివేకానంద ఐకాన్ అవార్డు రావడం చాలా సంతోష దాయ కమని వరంగల్ శాయంపేటకు చెందిన వీవీఆర్ రెస్‌డెన్సి కాలనీ వాసులు అభినందనలు తెలియ చేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తీగల శుభను కాలనీ వాసులు అందరు కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తీగల శుభ మాట్లాడుతూ వరంగల్ నుంచి స్వయంకృషి మహిళా సొసైటీలో వారు చేస్తున్న సేవలకు గాను బికె టాలెంట్ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ కెఎఫ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యుఎస్ఏ వారు ఢిల్లీలో స్వామి వివేకానంద ఐకాన్ అవార్డును హర్యాన ఎమ్మెల్యే ఓం పాల్ కశ్యప్, సుప్రీమ్‌కోర్టు జడ్జి కాళీరమన్ ఎన్‌జీవో తీగల శుభ తోపాటు స్వయంకృషి మహిళా సొసైటీ సభ్యులకు ఈ అవార్డును అందచేసి ప్రశంసాపత్రంను అందించినట్లు తెలిపారు. వరంగల్‌లోని స్వయంకృషి మహిళా సొసైటీ వారు వయోవృద్ధుల సహాయార్థం చేస్తున్న సహాయ సహకారాలకు గాను కెఎఫ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు స్వామివివేకానంద ఐకాన్ అవార్డును అందించడం చాలా సంతోషదాయకమని, వరల్డ్‌బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తనకు, సొసైటీకి స్థానం లభించడం ఆనందంగా ఉందని తెలియచేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు గాజర్ల కల్పన, రేణుక, భావాని, వనమాల, లత, వీణ, స్పందన, తులసి, కోమల, రమ తదితరులు పాల్గొన్నారు.

## నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
హన్మకొండ నయీంనగర్‌లోని నాయిని రాజేందర్‌రెడ్డి స్వగృహంలో టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాళ్, హన్మకొండ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీప్‌రెడ్డి, మేకల ప్రవీణ్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల నుండి పలువురు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పుల్ల అరుణ్క ఉమార్, సరోత్తంరెడ్డి, అరవింద్, చందు, శ్రీని వాస్, అజయ్, పుల్ల అనిల్, ఆకారపు ప్రవీణ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మైనారిటీ కాంగ్రెస్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, జిల్లా ఎస్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, ఓబీసీ డిపార్టుమెంట్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ వైస్ చైర్మన్ సిరబోయిన సతీష్ తదితరులు ఉన్నారు.

**క్రిస్మస్ కానుకగా చీరల పంపిణి....**
వడ్డెపల్లి 58వ డివిజన్ ఇందిరా కాలనీలో డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్‌అండ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షురాలు తాళ్లపెల్లి మేరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొని వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలు చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నాగరాజు, గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వప్న, నల్ల లలితమ్మ,, ఇమ్మడి మురళి, అశోక్, విజయ్, కాలని ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గుంటి సుకన్య...**
హన్మకొండ పెద్దమ్మ గడ్డకు చెందిన గుంటి



సుకన్యను జిల్లా మహిళా కాంగ్రెష్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ హన్మకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హన్మ కొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేం దర్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు బంక సరళ, ఉత్తర్వులు, కాపీని గుంటి సుకన్యకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోతుల శ్రీమాన్, హన్మకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీధర్‌యాదవ్, గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వప్న, జి.సంగీత, అనిత, భారతి తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట మండలంలో పట్టంపూజ



**శాయంపేట, డిసెంబరు 21 ప్రభాతవార్త :**
అయ్యప్పస్వామి పట్టం పూజను స్వామి బాసనీ బాలకృష్ణ కన్నెసామి స్వగృ హంలో గురుస్వామి సామల భిక్షపతి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్పస్వామి పూజ నిర్వహించారు. అయ్యప్ప స్వామికి పూలు, పండ్లు అలంకరించి పీఠంపై ప్రతిష్ఠించి స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో పసునూరి భిక్షపతి, దిద్ది రమేష్,నామని శివ మార్త సుమన్,గోరంట్ల ప్రశాంత్, గట్టుకిషన్, బొల్లపెల్లి సదానంద, కంద గట్ల రమేష్, బాసని మల్లికార్జున్, విశాల్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

# పాఖాల తైబందికి త్రాగునీరు విడుదల



ఖానాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

జిల్లాలోనే ధాన్యగారంగా పేరుగాంచిన పాఖాల సరస్సు తైబందికి గురువారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, సాగునీటిని విడుదల చేశారు. అనంతరం తన సొంత ఖర్చులతో చేపడుతున్న కాల్వలో పూడిక తీన పనులను ద్విచక్ర వాహనంపై దాదాపు నాలుగు కిలో మీటర్లు పర్యటించి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఖాల రెండో పంటకు గాను నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఏ సంవత్సరం లేని విధంగా ఈ సంవత్సరం అత్యధికంగా 14500 ఎకరాలకు రబి తైబందిని ఖరారు చేయడం జరిగిందని అంతేకాకుండా అనాధికారంగా మరో ఐదు వేల ఎకరాలు రైతులు సాగు చేసుకుంటారని అన్నారు. కాల్వల్లో పూడిక తీత అధికంగా ఉండి చివరి ఆయకట్టుకు నీరందడం లేదని మండల రైతులు తమ దృష్టికి తీసుకురావడంతో ఈ పూడిక తీత పనులను చేపట్టడం జరిందని చివరి ఆయకట్టు ప్రతి రైతు ఎకరాకు సాగునీరందేలాగా ప్రణాళిక రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం ఒక నెల ముందుగానే సాగునీరందించడం జరుగుతుందని రైతులందరు త్వరగా నాట్లు వేసుకోవాలని కోరారు. వచ్చే సంవత్సరం మే లో కాల్వలను శాశ్వత నిర్మాణం చేయడం జరుగుతుందని రైతులందరు దీనికి సహకరించగలరని అన్నారు. రైతులు సహకరించినట్లయితే క్రాప్ హాలిడే లేకుండానే కాల్వల నిర్మాణ పనులు పూర్తి చేయవచ్చని అన్నారు. రైతులందరికి సంబంధించిన సమస్య కాబట్టి పార్టీలకు అతీతంగా అందరు సహకరించాలని కోరారు. గత పాలకులు చేసిన తప్పువల్లే నేడు ఈ కాల్వలకు ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, వైస్ ఎంపిపి ఉమా ఉపేందర్‌రెడ్డి, అశోక్‌నగర్ సర్పంచ్ కవిత రవితో పాటు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి, బొప్పిడి పూర్ణ, రాగంపేట సర్పంచ్ ఐలయ్యతో పాటు ఈఈ సల్మాన్‌రాజ్, రమేష్‌తో పాటు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత: ఎంపిపి

### కస్తూర్భా బాలికలకు సోలర్ దీపాల పంపిణి



చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

చదువులతో పాటు విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇస్తుందని ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సహకారంతో స్థానిక కస్తూర్భాగాంధీ గురుకులంలో బాలికలకు బుదవారం సోలార్‌స్టడి ల్యాంపుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గతంలో కంటే బిన్నంగా ముఖ్యమంత్రి కేసిఆర్ విద్యారంగాన్ని భలోపేతం చేస్తున్నాడన్నారు. అన్ని వర్గాల ప్రజలకు గురుకులాలు ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. విద్యార్థులకు చదువులు ఎంత ముఖ్యమో వారి ఆరోగ్యం అంతే ముఖ్యమన్నారు. మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం అందుబాటులో ఉందన్నారు. వార్షిక పరీక్షల గడువు సమీపిస్తున్నందున విద్యార్థులు చదువులపై దృష్టి పెట్టాలన్నారు. దానికి అనుగుణంగానే సోలర్ స్టడీ దీపాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, మాజీ జడ్పిటిసి జన్నుతుల రాంరెడ్డి, గురుకులం స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, గట్ల రాంబాబు, ఉపాధ్యాయినీలు తేజస్విని, షాహీనా, మంజుల, సంధ్య, సబిత, రాజ్యలక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్ విధానం(సిపిఎస్) రద్దు చేయాలి



నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

జాతీయ విద్యా విధానం ఎన్‌పిఎస్ 2020 మరియు కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం సిపిఎస్ రద్దు చేయాలని దేధవ్యాప్త క్యాంపెన్లో భాగంగా టీఎస్‌యుటిఎఫ్ వరంగల్ జిల్లా శాఖ, నర్సంపేట మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం నర్సంపేటలో పలు పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్‌పిహెచ్ఎస్ నర్సంపేట పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తాటికాయల కుమార్ బద్దం వెంకటరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇస్తూ, రాష్ట్రాల హక్కులను హరిస్తూ, అశాస్త్రియ, తిరోగమన భావాలను బోధించే విధంగా రూపొందించిన నూతన విద్యా విధానం 2020ని రద్దు చేయాలని, 2004లో నాటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని ఉపసంహరించి అందరికీ పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరుతూ ప్రచార జాతాలు నిర్వహించి రాష్ట్రపతికి వినతిపత్రం ఇచ్చేందుకు గాను సంతకాల సేకరణ చేపట్టారు. సిపిఎస్‌ని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయకుంటే దేశవ్యాప్తంగా ప్రచార జాతాలు, సంతకాల సేకరణ జరుగుతున్నాయన్నారు. సిపిఎస్‌ని అమలు చేయడం లేదా రద్దు చేసుకోవడం రాష్ట్రాల పరిధిలోని అంశమని పార్లమెంట్‌లో చెప్పి మరో వైపు ఆ విధంగా రద్దు చేసుకున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వాలకు వారు చెల్లించిన సొమ్ములు వెనక్కి ఇవ్వడం కుదరదని చెప్పటం దుర్మార్గం అన్నారు. పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని సవరించి సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, దాని నుండి బయటకు వచ్చే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా వెంటనే సిపిఎస్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేసి ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని నిరూపించుకోవాలని అని అన్నారు. అ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.రవీందర్, ఎస్.ఎ. రవుఫ్, కె.రమేష్, మండల బాధ్యులు కె.కె. కుమార స్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్గ సామాజిక పోరాటాలే పునాదిగా ఉద్యమం

### ఎంసిపిఐ (యు) జిల్లా ప్లీనరీ నిర్ణయం



నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శిగా కామ్రేడ్ పెద్దారపు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లాలో ప్రజా ఉద్యమాలను వర్గ సామాజిక పునాదిగా చేపట్టాలని ప్లీనరీ సమావేశం నిర్ణయించింది. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా రెండు రోజుల ప్లీనరీ సమావేశాలు ముగిసాయి. ఈ ప్లీనరీ సమావేశాల్లో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గోనే కుమారస్వామి ప్రవేశపెట్టిన జిల్లా రిపోర్టుపై ప్రతినిదులు చర్చించి పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యలపై తీర్మానాలు చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి కేంద్ర కమిటీ సభ్యులు వనం సధాకర్ వరికప్పుల వెంకన్న, కుంభం సుకన్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంసారెడ్డి, కన్నం వెంకన్నల సమక్షంలో నూతన జిల్లా కమిటీని 35 మందితో పునర్ నిర్మాణం చేశారు. జిల్లా కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా నూతన కార్యదర్శిగా కామ్రేడ్ పెద్దేరపు రమేష్, జిల్లా సహాయ కార్యదర్శిగా కామ్రేడ్ నర్ర ప్రతాప్‌లను ఎన్నుకున్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా జిల్లాలోని 12 మండలాల నుంచి ప్రాతినిధ్యం ఉందని అలాగే 200 మంది ప్రతినిధులు హాజరయ్యారని భవిష్యత్తు ఉద్యమాలకు ప్లీనరీ సమావేశం నాంది పలుకుతుందని కొత్తగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పెద్దారపు రమేష్ నాయకత్వంలో జిల్లా కమిటీ సభ్యులు మరింత పట్టుదలతో పనిచేసి పార్టీని విస్తరించేందుకు చేయాలని కామ్రేడ్ గోనె కుమారస్వామి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నాయకులు గడ్డం నాగార్జున, నాగెల్లి కొమురయ్య, మంద రవి, ఎండీ రాజా సాహెబ్, సుంచు జగదీశ్వర్, వంగల రాగసుధ, కనకం సంధ్య, గుగులోత్ అరుణ్ నాయక్, జన్ను రమేష్, గటికే జమున, ఎండీ ఇస్మాయిల్, ఐతం నాగేష్, కందికొండ కుమారస్వామి, దామ సాంబయ్య, సీతారాములు, గాజుల వెంకటయ్య, బత్తిని కుమారస్వామి, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## టీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు



నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

టీఆర్ఎస్ పార్టీలోకి నర్సంపేట మండలం చంద్రాయపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు మరియు కార్యకర్తలు చేరారు. గులాబీ కండువాను కప్పి టీఆర్ఎస్ కుటుంబంలోకి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆహ్వానించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతో మంది గులాబీ దళంలో చేరడం రిజావుగా మారింది. కేసీఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది. అందుకే అభివృద్ధి కావాలంటే టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు. ఈ నమ్మకంతోనే తాజాగా నర్సంపేట మండలం చంద్రాయపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 2వ వార్డు సభ్యులు భాషబోయిన జమున- శ్రీను, 3వ వార్డు సభ్యులు వీరమల్ల కవిత-చంద్రశేకర్, భాషబోయిన రవి, భాషబోయిన రాజన్న, భాషబోయిన రాజు, గణేష్, సురేష్, వీరమల్ల కుమారస్వామి, సింగనబోయిన రాజు, బొమ్మర కుమారస్వామి, శ్రీనులతో పాటు 15 కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాను కప్పి ఆహ్వానించారు.

## జాతీయ స్థాయి సైకిల్ పోల్ పోటీలకు ఎంపిక



దుగ్గొండి, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మండల కేంద్రం ఆదర్శవాణి విద్యానికేతన్ పాఠశ్శాల విద్యార్థులు జాతాయ స్థాయి సైకిల్ పోల్ పోటీలకు మురావత్ అఖిత భూక్య పూర్ణబాయిలు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ నగనబోయిన రవి అన్నారు. మండల కేంద్రంలో బుదవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమవేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా జనగామాలో జిల్లా స్థాయిలో సైకిల్ పోల్ పోటీల్లో గెలుపొందారన్నారు. రాష్ట్ర స్థాయిలో కరీంనగర్ ఆడి గెలుపొందారన్నారు. ఈ నెల 21, 22, 23 నాగపూర్‌లో జాతయ స్థాయి పోల్ పోటిల్లో పాల్గొంటున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో ఎంతో మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడలతో శారీరక ఉల్లాసం, మానసిక దారుడ్యం పెంపొందుతుందన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బుచ్చన్న, ప్రిన్సిపాల్, పిండి యుగేందర్, సుధాకర్, పిఇటిలు కార్తిక్, దేవేందర్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ప్రతిభ పోటీల్లో సత్తా చాటిన సిద్దార్థ విద్యార్థి



చెన్నారావుపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త

చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకులం విద్యార్థులు మరోసారి ప్రతిభ పోటీ పరీక్షల్లో సత్తా చాటి ఆదర్శంగా నిలిచారు. శ్రీశ్రీనివాస రామా నుజన్, ఫౌండేషన్ తెలంగాణ ఒలంపియార్డ్ వారు విద్యార్థులకు ప్రతిభ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న పాఠశాలకు చెందిన బి.చేతన్ రాష్ట్ర స్థాయిలో ఉత్తీర్ణత సాధించగా గోయోగేశ్వర్, సంతోష్, గుగులోతు చిత్రజ, దారావత్ జీవన్, పూజిత, వైశాలీలు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచారు. కార్యక్రమంలో వరంగల్ నిట్ ప్రొఫేసర్ రమణారావు, ఇన్‌కమ్ ట్యాక్స్ కమీషనర్ జీవన్‌లాల్, గణిత రిసర్చన్ కిషోర్, బుల్లితెర నటులు అప్పారావు, రాజమౌళి చేతుల మీదుగా అవార్డును అందు కున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం కర్ణాకర్‌రెడ్డి, గోయేశ్వర్, జగదీశ్వర్, వేణు, రమేష్, కొండపర్తి కృష్ణమోహన్, ప్రదీప్, గణేష్, విష్ణు, రాజు తదితరులు ఉన్నారు.

# రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

◆ మంత్రి సత్యవతి రాథోడ్‌కు వినతి పత్రం అందించిన ◆ కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్

**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కు కిసాన్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, పక్క జిల్లాలో దొడ్డు ధాన్యం ను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మన జిల్లాలోనే దొడ్డు ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో



రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ములుగు జిల్లా లో అత్యధిక వర్షపాతం ఉంటుందని, వరి పంటలు అధికంగా పండి దిగుబడి వస్తుందని అన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేకుంటే రైతుల పక్షాన ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, గ్రామకమిటి అధ్యక్షులు గుండ భిక్షపతి, కిసాన్ కాంగ్రేస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టెవాడ తిరుపతి, నాయకులు కుక్కల నాగరాజు, కర్నే రతన్, సురేందర్, సమ్మయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యూట్రిషన్ ఆహారం .. నూరేండ్ల జీవితం

◆ప్రజల ఆరోగ్యమే కేసిఆర్ లక్ష్యం ◆గర్భిణీలు ఈ పౌష్టికాహారం తీసుకుంటే ఎంతో ఆరోగ్యం ◆మెరుగైన వైద్యంతో పాటు పోషకాల ఆహారం ◆జడ్పీవైస్‌చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ◆ఐటిడిఏ డిప్యూటి డిఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్

**తాడ్వాయి, ప్రభాతవార్త :** గర్భిణీ మహిళలు తీసుకునే న్యూట్రిషన్ ఆహారం పుట్టబోయే బిడ్డలకు నూరేండ్ల జీవితాన్ని ఇస్తాయని జడ్పీవైస్‌చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో కేసిఆర్ కిట్ల పంపిణీపై అవగాహన సదస్సును నిర్వహించారు. నర్సింహాపురం, ఇంద్రానగరం, తాడ్వాయి, ఎస్సీ కాలనీకు చెందిన గర్భిణీ మహిళలకు వీటిపై అవగాహన కల్పించి కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రజలు ఆరోగ్యంగా ఉండడమే కేసిఆర్ లక్ష్యమని, ప్రజల కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కిట్ల పంపిణీ కార్యక్రమం కన్నుల పండువ వలనే అన్ని కేంద్రాలలో జరపాలని పిలుపునిచ్చినట్లు తెలిపారు. రోజుకు ఒక కేంద్రం లో కిట్ల పంపిణీ చేస్తారని తెలిపారు. అంగరంగ వైభవంగా ఆరోగ్య కేంద్రాల వారీగా గ్రామాలలో కిట్ల పంపిణీ చేయాలన్నారు. ఈ కిట్లల్లో గల పోషకపదార్థాల న్యూట్రిషన్‌లను ఆహారంగా తీసు



కోవాలన్నారు. ఈ పోషకవిలువలు అంగన్‌వాడీ కేంద్రాలలో సైతం గుడ్లు, పాలు, పిండి పదార్థాలు, పల్లిపట్టీలు గర్భిణీలు తిన్నట్లయితే ఆరోగ్యవంతమైన బిడ్డలు జన్మిస్తారని అన్నారు. అనంతరం ఐటిడిఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్ మాట్లాడారు. మెరుగైన వైద్యంతో పాటు పోషక విలువలు గల ఆహారం తీసుకుంటే ఆరోగ్యమైన పిల్లలు జన్మిస్తారు. తల్లులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు.

# మేడారం రోడ్లపనులకు మోక్షం ..!

◆వారం రోజులుగా ముమ్మరంగా సాగుతున్న పనులు ◆రోడ్డు మరమ్మత్తు పనులను అధికారులు పర్యవేక్షణ ◆జాతర సమీపిస్తుండగా కదలిన అధికారులు ◆అదేక్రమంలో మిగతా అధికారులు చేస్తే బాగుండు ..

**తాడ్వాయి, ప్రభాతవార్త :** మేడారం మినీ జాతర సమీపిస్తుండడంతో రోడ్ల మరమ్మత్తు పనులకు మోక్షం లభించింది. మేడారంలోని శివారంసాగర్ చెరువు నుండి ఆర్టీసీ వై.జంక్షన్‌వరకు ఇంగ్లీష్ మీడియం గురుకులం నుండి రెడ్డిగూడెం దాక, వెంగళాపురం ఊరి చివరి నుండి చెక్‌పోస్టు వరకు ఇసుక లారీల వలన బీటీ రోడ్డు పాడైంది. వాహనాలలో మేడారం వచ్చే భక్తులకు ఇబ్బంది కరంగా మారింది. మినీ మేడారం జాతర సమీపిస్తుండడంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాడైన రోడ్డు దగ్గర మరమ్మత్తు పనులను చేపట్టాలని, అందుకు కావాల్సిన నిదులను మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా రోడ్డు మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడంతో వారం రోజులుగా రోడ్డు మరమ్మత్తు పనులు సాగుతున్నాయి. రోడ్డు పనులు నాణ్యతగా ఉండేందుకు గాను ఎప్పటికప్పుడు అధికా



రులు పర్యవేక్షణ చేస్తున్నా రు. మినీ జాతర దగ్గర పడడంతో భక్తుల రద్దీ పెరిగింది. హన్మకొండ నుండి వచ్చే వాహనాలు పసరా మీదుగా మేడారం చేరుకుంటున్నారు. తాడ్వాయి మీదుగా వచ్చే వాహనాలు ఆర్టీసీ వై. జంక్షన్ ద్వారా జంపన్నవాగుకు వెళ్తున్నారు. వాహనాల రద్దీ పెరగడంతో అదికారులు కూడా పనులు చేసేందుకు కదలినట్లు తెలుస్తుంది.

# యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని ప్రారంభం

**నర్సంపేట, డిసెంబర్ 21, ప్రభాతవార్త** నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు ఏఐసిసి మెంబర్ దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేముల ఇంద్రదేవ్ అధ్యక్షతన యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి రాహుల్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్ లు ప్రారంభించారు. నర్సంపేట నియోజకవర్గ యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమ ఇంచార్జ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాహుల్ రెడ్డి మాట్లాడుతూ యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రతి బూత్‌లో ఐదుగురిని ఎన్రోలర్‌గా నియమించుకోవాలని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చుటకు యువత కష్టపడాలని తెలియజేశారు.రాష్ట్రంలో టిఆర్ఎస్ కేంద్రంలో బీజేపీ లు ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామిలను మరిచారని రానున్న రోజుల్లో వారికీ ప్రజలు బుద్ధి చెప్పెటకు సిద్ధంగా వున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక హామీలను మరిచిన కేసీఆర్ టీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిన మోస పూరిత హామీలను ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శివ, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ములకల మనీష్, రావు మైపాల్ రెడ్డి, పురుషోత్తం, సురేష్, శాఖమూరి ముకేష్ చౌదరి, నరిగే ప్రవీణ్, ముక్కముడి అశోక్, బండి హరీష్, బొంత రంజిత్, బండి శివ, కోల చరణ్, మైదం రాకేష్, ఇజ్జగిరి దిలీప్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# నిధులు సక్రమంగా వినియోగించాలి

జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని

సమగ్రశిక్ష అకౌంట్స్ ఆఫీసర్ బద్ధం సుదర్శన్ రెడ్డి





**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ములుగు జిల్లాలోని పాఠశాలలకు, పాఠశాల సముదాయాలకు, మండల విద్యా వనరుల కేంద్రాలకు 2022-23 విద్యా సంవత రానికి నిర్వహణ నిధులు, క్రీడా సామాగ్రి కొనుగోలు కు వృత్తి విద్యా నిర్వహణకు, సివిల్ వర్స్క్ కు గాను మొత్తం రూ. 1,72,50,374 లు మంజూరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, సమగ్ర శిక్ష ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్ బద్దం సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్య ఆధారంగా పాఠశాల నిర్వహణకు అవసరమైన నిధులు రూ. 84,45,000లు 417 పాఠశాలల ఖాతాలలో జమచేయడం జరిగిందని, వీటిని నియమ నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని వారు పేర్కొన్నారు. ఈ నిధులను రికార్డ్స్, రిజిష్టర్స్ కొనుగోలుకు, జాతీయ పండుగల నిర్వహణకు, టాయిలెట్స్ సామాగ్రి కొనుగోలు కు ఖర్చు చేయాలని విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం వినియోగించుకోవాలని తెలిపారు. 331 పాఠశాలలకు 20,90,000 రూపాయలు క్రీడా సామాగ్రి కొనుగోలు కు నిధులు వారి ఖాతాలలో జమచేయడం జరిగిందిన పేర్కొన్నారు. జిల్లాలోని 30 పాఠశాలల సముదాయాలకు రూ. 4,95,00 లు సంబంధిత ఖాతాలలో జయచేశామని తెలిపారు. ఇట్టి డబ్బులను సముదాయ సమావేశం నిర్వహణకు, కృత్యమేళ నిర్వహణకు, రికార్డ్సు, రిజిష్టర్ల కొనుగోలుకు, ప్రయాణ భత్యం, ఇంటర్నెట్ మరియు స్టేషనరీ వార్త పత్రికల కొనుగోలుకు వినియోగించాలని సూచించారు. జిల్లాలోని 8 విద్యా వనరుల కేంద్రాలకు రూ.3,60,000 లు వారి ఖాతాలో జమచేశామని తెలిపారు. నాలుగు పాఠశాలల్లో వృత్తి విద్యా కోర్సుల నిర్వహణ చేయడానికి రూ. 1,92,000 లు సంబంధిత ప్రధానోపాధ్యాయుల ఖాతాలో వేశామని పేర్కొన్నారు. అలాగే సివిల్ వర్క్స్ కింద 56,68,374 రూపాయలు మంజూరు చేయడం జరిగిందని వారు వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన నిధులను పాఠశాలకు, విద్యార్థులకు లాభం కలిగేలా మార్గదర్శకాలకు అనుగుణంగా భాధ్యతాయుతంగా ఖర్చు చేస్తూ సరైన పద్ధతిలో రికార్డ్సు నిర్వహణ ఉండాలని వారు తెలిపారు.

# కార్గో సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** టీఎస్ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు సధ్వినియోగం చేసుకోవాలని వరంగల్ టూ డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఆర్ఎంఈ శ్రావణ్ కుమార్ అన్నారు. టీఆర్ఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ ఆధ్వర్యంలో స్థానిక వై జంక్షన్ నుంచి బస్టాండ్ వరకు కార్గో సేవల అవగాహన పై ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏటూర్‌నాగారం కార్గో సేవలు పున ప్రార భించామని తెలిపారు. ఆర్టీసీ కార్గో సేవలు వినియోగదారులకు మరింత చేరువయ్యే విధగా అతి తక్కువ సమయంలో సురక్షితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఆర్టీసీ సేవలను ఆదరించిన విధంగానే కార్గో సేవలను ఆదరించి ఆర్టీసీ అభ్యున్నతికి పాట పడాలని అన్నారు. ఈకార్యక్రమంలో డిఎంఈ రాము, ప్రకాష్, కంట్రోలర్ చల్ల శ్రీనివాస్, కార్గో ఏజెంట్ గడ్డం వినయ్ కుమార్, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్న సిఎం కేసిఆర్

## మాతా శిశు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## కేసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ కార్యక్రమంలో

## స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



**ములుగు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** వ నాతా శిశు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. రాష్ట్ర స్థాయిలో బుధవారం 9 జిల్లాల్లో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్స్ పంపిణీ పథకం ప్రారంభిస్తుండగా, ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశం మందిరంలో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. పంపిణీ కార్య క్రమాన్ని మంత్రి సత్యవతి రాథోడ్, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పీఓ అంకిత్ లతో కలిసి ఈ కిట్స్‌ను గర్భిణీ స్త్రీలకు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గర్భినీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలని, పుట్టిన పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఆరోగ్య లక్ష్మీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. గర్భం దాల్చిన మహిళ అలాగే ఆరు నెలల బాలింత వరకు కడుపునిండా ఒక పూట అన్నం పెట్టడం, ఒక కోడిగుడ్డు రెండు వందల మిల్లీ గ్రాముల గ్లాస్ పాలను ఇస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గిరి పోషణ క్రింద ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. గర్భిణీ స్త్రీలలో ఏడో నెల, తొమ్మిదో నెలలో రక్తహీనత అనేది బయటికి తెలుస్తుందని, అందుకు తల్లి బిడ్డా క్షేమం కోసం రూ.2 వేల ఖర్చుతో ఒక కిట్, రెండు సార్లు అనగా రూ. 4 వేలు ఒక గర్భిణీ మహిళ కోసం ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మొదటి విడతలో భాగంగా తొమ్మిది జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకాన్ని త్వరలోనే రాష్ట్రమంతటా అమలు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావును ఆమె కోరారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి కేసిఆర్ ఆలోచన అని ఆమె తెలిపారు. ఇప్పటికే ములుగు జిల్లాలో హెల్త్ ప్రొఫైల్ పూర్తి చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కార్డులు ప్రచురించామని ఆమె వివరించారు. జిల్లాల్లో గిరిజన మారుమూల లంబాడా, కోయగూడాలలో సంక్షేమ అభివృద్ధికి పథకాలు, పేదోళ్లకు పారదర్శకంగా అందిస్తున్నామని తెలిపారు. ములుగు జిల్లా సమగ్ర అభివృద్ధికి కంకణ బద్ధులమై పనిచేస్తామని అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ కలెక్టరేట్ భవన నిర్మాణ భూమి పూజకు సిఎం త్వరలో జిల్లా కు వస్తారని తెలిపారు. వర్షాలకు పాడైన ఆర్ అండ్ బి, పి.ఆర్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయన్నారు. త్వరలోనే పనులు మంజూరు చేసి ప్రారంభిస్తామని అన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి మాసంలో మినీ మేడారం జాతర ప్రారంభం కానుందని, అభివృద్ధి పనులకు కలెక్టర్ రూ. 2 కోట్లు నిధులు మంజూరు చేయమని కోరగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, మేడారం జాతరకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జనవరి మొదటి వారంలోనే మేడారం మినీ జాతర నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి వివరించారు. ఈ నెల 28న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక సందర్భంగా రామప్ప పరిసర ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు, వసతులు సమకూరుస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వై.వి గణేష్, డిఆర్ఓ కె. రమాదేవి, జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య, ఆసుపత్రి సూపరిండెంట్ జగదీశ్వర్, కేసిఆర్ న్యూట్రిసన్ కిట్ ఇంచార్జీ డా.రాజేశ్వర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీటీసీలు సకినాల భవాని, తుమ్మల హరిబాబు, గై రుద్రమ దేవి, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదు

## ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే రైతులకు రశీదు ఇవ్వాలి

## ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎమ్మెల్యే



**కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

కాటారం మండలం శంకరాంపల్లి గ్రామంలో పిఏసిఎస్ వరి కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బబూ సందర్శించారు. కేంద్రంలో కలియ తిరుగుతూ ధాన్యం నిల్వలను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరిశీలించారు. ఈసందర్భంగా పలు సమస్యలను స్థానిక రైతులు శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే జాయింట్ కలెక్టర్‌తో, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రైతులకు సమస్యలు లేకుండా వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. అనంతరం శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులను మోసం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో తాలు, తేమ పేరుతో రైతులను మోసం చేస్తే సహించమని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని అన్నారు. ధాన్యాన్ని తూకం వేసిన వెంటనే రైతులకు రశీదును అందజేయాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, శంకరాంపల్లి, దామెరకుంట సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, బాసాని రఘువీర్, ఎంపిటీసీలు బోడ మమత-నరేష్, మహేష్ రవీందర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మడిపెల్లి సమ్మయ్య, మాజీ సర్పంచ్‌లు కారెంగల తిరుపతి గౌడ్, అజ్మీర రాజు నాయక్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కడారి విక్రమ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# శరణుఘోషతో ప్రతిధ్వనించిన రామాలయం

**ఖిల్లా వరంగల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**



స్వామియే శరణమయ్యప్ప, స్వామి శరణం అని శరణు ఘోషతో శివనగర్‌లోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మండపం ప్రతిధ్వనించింది. బుధవారం హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పడిపూజకు 34వ డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి హాజరై అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలతో పాటు పడిపూజ కార్యక్రమంలో భక్తులు అయ్యప్ప శరణు ఘోషతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో హరిహరపుత్ర అయ్యప్పసేవాసమితి నిర్వాహకులు బత్తిని సతీష్ కుమార్, గౌడబత్తుల సత్యం, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణమూర్తి, గురుస్వాములు ఆడెపు శ్యాంసుందర్, భైరి శ్యాం, మధు, ఎల్లాగౌడ్, శ్రీధర్, అశోక్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు పేదలకు దక్కేవరకు భూ పోరాటం

## పోత్తులున్న హుస్నాబాద్ ను వదులుకోం

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21:**

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు భూ పోరాటాలు ఆగవని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ఆదరి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సిపిఐ సర్వసభ్య సమావేశం కు ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ పోత్తులు ఉన్న హుస్నాబాద్ ను వదులుకోనని ఎంపీటీసీ నుండి జాతీయ స్థాయి వరకు నాయకుడుగా ఎదిగి కమ్యూనిస్టు పార్టీ ఆదేశాల మేరకు పేదల పక్షాన పోరాటం చేస్తూ సిపిఐ పార్టీ పేదల కోసమే పుట్టిందని గుర్తు చేశారు. పది సంవత్సరాల్లో అందరికి కూడు గుడ్డ విద్యా వైద్యం అందేలా పౌరులందరూ కృషి చేయాలని ప్రభుత్వాలు దానికి అనుగుణంగా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం పెట్రోల్ డిజిల్ గ్యాస్ ధరలు ఆకాశం అంటే అని స్వార్ధం కోసం బిజెపిపార్టీ ధరలు పెంచి దోపిడి గురి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. డబ్బా ఇల్లు పాయే డబల్‌బెడ్ రూమ్ పాయే అన్నట్లుగా నిరుపేదలకు ఇండ్లు దక్కలేదన్నారు. ప్రభుత్వ భూమి ఉంది నిర్మాణం కోసం నిరుపేదలకు ఐదు లక్షల మంజూరు చేయాలన్నారు. ప్రజల సొమ్ము ఎప్పుడూ ప్రజలకే చెందాలని దానికి అనుగుణంగా ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. భీమదేవరపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో కమ్యూనిస్టు పార్టీ శాఖలు ఏర్పడాలని జనవరి 1వ తారీకు లోపు శాఖలు ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఎగరా వేయాలని జనవరి 15 మండలంలోని ప్రతి గ్రామానికి వచ్చి ప్రజా సమస్యలు తెలుసు కుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కలపల్లి శ్రీనివాస్ రావు హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎల్లేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాములు ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యులు మార్పాక అనిల్ ఏఐ.ఎస్.ఎఫ్ జిల్లా కార్యదర్శి వేల్పుల ప్రసన్న జిల్లా మహిళా కార్యదర్శి మంచాల రమ నాయకులు మంచాల తిరుపతి ఆదరి రమేష్ పప్పు రాజమౌళి నదునూరి సదానందం టేకుమట్ల అశోక్ కృష్ణా రెడ్డి రావుల తిరుపతి ఐశ్వర్య మహిమ రంజిత్ పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాలలు స్థిరమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి..

## సమాజంలో ఉన్నతంగా ఎదగాలి..

## సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

## బాలలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## సమస్యలను 1098టోల్ ఫ్రీ నంబర్‌కు తెలుపాలి

## మోటివేషనల్ స్పీకర్, బాలల సంక్షేమ సమితి సభ్యులు కె.దామోదర్

**కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

బాలలు జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే స్థిరమైన లోక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సైకాలజిస్ట్, బాలల సంక్షేమ సమితి సభ్యులు కె.దామోదర్ అన్నారు. బుధవారం కాటారంలోని ఆదర్శ హైస్కూల్‌లో ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు బాలల సమస్యలు, సంబంధిత చట్టాలు, వ్యక్తిత్వ వికాసంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా దామోదర్ మాట్లాడుతూ..బాలలు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈపోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, చదువులో రాణించాలని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్‌ను పాడు చేసుకోవద్దని తెలిపారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే జీవితం ఆనందమయం అవుతుందని అన్నారు. అసాంఘీక కార్యకలాపాల జోలికి పోయి విద్యార్థుల బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం బాలల సంరక్షణ అధికారి బాలల హక్కులు, సమస్యల పరిష్కారానికి సంబంధించిన చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి ఏ.వెంకటస్వామి, సోషల్ వర్కర్ లింగారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్తీక్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టండి

**పాత ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఆధునీకరించండి**

**బల్దియా కమీషనర్ పి. ప్రావీణ్య**

**బల్దియా, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమీక్ష**



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని బల్దియా కమీషనర్ ప్రావీణ్య పేర్కొన్నారు. బుధవారం కుడా కార్యాలయంలో ట్రాఫిక్ నియంత్రణకు బల్దియా ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ట్రాఫిక్ అడిషనల్ డిసిపి పుష్పా రెడ్డితో కలిసి కమీషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జీడబ్ల్యూఎంసీ పరిధిలో ప్రస్తుతం ఉపస్థితిలో ఉన్న 18ట్రాఫిక్ సిగ్నల్స్ ను నవీకరించడంతో అదనంగా నాలుగు ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేయడం ప్రతిపాదించాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పాదాచారుల సౌకర్యార్థం జీబ్రా లైన్స్ ఏర్పాటుచేయాలని జంక్షన్‌లను అభివృద్ధి చేయడంతో పాటు మహానగర వ్యాప్తంగా ప్రధాన రహదారులలో డివైడర్లను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ కమీషనరేట్ జంక్షన్ నుంచి కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ వరకు గల సెంట్రల్ మీడియం ఎత్తు పెంచాలని తెలిపారు. మహానగర వ్యాప్తంగా పచ్చదనం పరిశుభ్రత ముఖ్యంగా సెంట్రల్ మీడియన్‌లలో పచ్చదనాన్ని పెంచుటకు చర్యలు తీసుకోవాలన్నారు. బల్దియా, టౌన్‌ప్లానింగ్ పోలీస్ అధికారులు సంయుక్తంగా జాయింట్ సర్వే నిర్వహించి నగరంలో ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలను గుర్తించడంతో పాటు పార్కింగ్‌కు అనువుగా ఉన్న స్థలాలను గుర్తించాలని సూచించారు. నగర ప్రజలు సెల్లార్‌లను వాహనాల పార్కింగ్‌కు వినియోగించేలా చూడాలని నిబంధనలను ఉల్లంఘించిన వారికి పబ్లిక్ సేఫ్టీ ఎంపవర్‌మెంట్ ఆక్ట్ ప్రకారం జరిమానాలు విధించాలని తెలిపారు. వీధి వ్యాపారులు రోడ్డును ఆక్రమించి వ్యాపారాలుచేస్తే తొలగించాలని భారీ వాహణాలు నగరంలోకి రాకుండా ట్రాఫిక్ పోలీస్ చర్యలు తీసుకోవాలని కమీషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సీహెచ్ఓ శ్రీనివాస్ రావు, ఈ ఈ సంజయ్ కుమార్, డిసిపి ప్రకాశ్ రెడ్డి, ఏసీపీ బషీర్, ట్రాఫిక్ పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా కంఠాత్మకూర్ ప్రాథమిక పాఠశాల

## మౌళిక వసతులు కరువు

**నడికూడ, ప్రభాతవార్త:**

ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసి కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని అధికారులు నాయకులు చెబుతున్నప్పటికీ పాఠశాలలు మాత్రం కనీస వసతులు లేక అస్తవ్యస్తంగా మారుతున్నాయి. హన్మకొండ జిల్లా నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ ప్రాథమిక పాఠశాల పరిస్తితి అస్తవ్యస్తంగా మారింది. కనీస వసతులు లేక విద్యార్థులు చదువుకునే వాతావరణమే కనిపించడం లేదు. సరిపడా గదులు లేక విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలో రెండు గదులు ఉండగా 1,2,3 వ తరగతులు ఒక గదిలో 4,5 వ తరగతులు ఒక గదిలో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుంది. పాఠశాలకు ప్రహరి గోడ నిర్మిస్తున్నందున ఓ గదిలో సిమెంట్ బస్తాలు వేయడంతో పాఠశాల ఆవరణలోనే శిదిలావస్థలో ఉన్న ఓ షెడ్లులోనే విద్యార్థుల విద్యాబోధనా జరుగుతుంది. వంటశాల లేకపోవడంతో ఈ షెడ్లోనే మరో పక్క వంట చేస్తున్నారు. కనీస వసతులైన తాగునీటి సౌకర్యం,







మరుగుదొడ్లు, పారిశుద్య నిర్వహణ, ఫర్నీచర్, ప్రభుత్వ ఆవరణలో గ్రీనరీ మరియు మద్యాహ్న బోజనానికి వంటశాల ఇలాంటి సౌకర్యాలు అక్కడేమి కన్పించడం లేదు. ఉపాధ్యాయులే చందాలు వేసుకుని స్కావెంజర్‌ను నియమించుకున్నారు. అంతే కాకుండా పరిసరాలు చెత్తాచెదారంతో ఉన్నందున పాముల భయం కూడా ఉంది. ఇలాంటి వాతవరణం లో తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపడానికి భయపడుతున్నారు. పాఠశాలల్లో వసతులు సమకూర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

### నాణ్యమైన విద్యకు మళిక వసతులు అవసరం-మాచర్ల బిక్షపతి ప్రధానోపాద్యాయులు

పాఠశాలలో ప్రస్తుతం రెండు గదులున్నాయి 1 నుండి 5 వ తరగతి వరకు ఇంకా మూడు గదులు అవసరమవుతాయి. పాఠశాలలో టాయిలెట్స్ కిచెన్ షెడ్ కూడా లేదు. పాఠశాలలో ప్రమాదకరంగా శిదిలావస్థలో ఉన్న షెడ్లు తొలగించి కొత్తవి నిర్మించి పాఠశాలలో మౌళిక వసతులు ఏర్పాటు చేసినట్లయితే విద్యార్థుల సంఖ్యను పెంచవచ్చు. నాణ్యమైన విద్యను అందించడం కోసం పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని ప్రధానోపాద్యాయులు బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు.

# ప్లాస్టిక్ క్రియేటివ్ క్లీన్ అంశం పై అరుదైన గౌరవం

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 21:**

ఎల్కతుర్తి మండలములోని దామెరా గ్రామ బాలుర పాఠశాలకు అరుదైన గౌరవం దక్కింద నీ గైడ్ మాస్టర్ కుమార స్వామి అన్నారు. ఈ సందర్బంగా కుమార స్వామి మాట్లాడుతూ హన్మకొండలో జరిగిన అమెరికన్ ఇండియా ఫౌండేషన్ అధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్లాస్టిక్ వ్యర్థాల పై వాడుకునే విధానాలపై ప్రాజెక్టు చేయగా దామెరా గ్రామానికి చెందిన విద్యార్థులకు మొదటి బహుమతి లభించిందని గైడ్ మాస్టర్ కుమారస్వామి అన్నారు. విద్యార్థులచే ఈ ప్రాజెక్టు కార్యాక్రమం చెయ్యగా విద్యార్థుల ను ఒక సృజనాత్మక తను వెలికితీసేందుకు ఈ కార్యక్రమ ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ అంశం పై 75 పాఠశాలలు కాంపిటీషన్లో పాల్గొనగా దామెరా బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రావడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ రావు, కిషన్ రావు, మండల విద్యాధికారి ఎం శ్యాంసుందర్, ఫౌండేషన్ ప్రతి నిధులు జరీన్ జాకాబ్, నిఫిజ్, అహ్మద్, పి నాగరాజు, మహేందర్, మహేష్ వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రోడ్ల ధ్వంసం పై కఠిన చర్యలు తీసుకోవాలి

**భీమదేవరపల్లి ప్రభాతవార్త డిసెంబర్ 21:**

రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లను ధ్వసం చేస్తున్న ట్రాకర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు వినతి ప్రతం అందజేశారు. బుధవారం రోజున అంబేద్కర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చెప్యాల ప్రకాష్ వినతి పత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ ట్రాక్టర్స్ క్రేజీ వీల్స్ కు పట్టిలు పెట్టకుండా రోడ్ల ధ్వసం చేస్తూ తీవ్ర నష్టం రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా ట్రాక్టర్ యజమానులకు అవాగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర సెక్రటరీ రేణుగుంట్ల బిక్షపతి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు కండ సుధాకర్ హన్మకొండ జిల్లా ఉపాధ్యాక్షులు అంబాల చక్రపాణి మండల అధ్యక్షులు కొమ్ముల నగేష్ అంబాల బక్క రాజు వాడుగుల సంపత్ మల్లంపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.







# ఎంజీఎంను ఆకస్మికతనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్





ప్రభాతవార్త, ఎంజీఎం

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి ఆదేశాల మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్విని తనాజీ వాకడె ఎంజీఎం ఆస్పత్రిలో జరుగుతున్న పారిశుధ్యం ఇతర నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డ్రైనేజీ సెప్టిక్ ట్యాంక్ శిధిలావస్థకు చేరిన విషయాన్ని 2 విలర్ కార్ పార్కింగ్ సమస్యల గురించి సూపరింటెండెంట్ వివరించారు. అట్టి విషయాలపై సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్ బడ్జెట్ నిమిత్తం ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్‌కు పంపాల్సిందిగా సూపరింటెండెంట్ టీఎస్ఎంఎస్ఐడీసీ ఇంజీనిర్లను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిటెం డెంట్ డాక్టర్ వి. చంద్రశేఖర్, ఆర్ఎంఓలు డాక్టర్ కే. మురళి, డాక్టర్ వి. దిలీప్ కుమార్, డాక్టర్ ప్రసాద్, ఇతర ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఒక జగన్నాధ రథం

## గుడిసెలు దక్కేంత వరకు పోరాటం ఆగాదు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమినేని. సాంబశివరావు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 21:**

మండలంలోని సూరారం గ్రామ శివారులో ఉన్న శికం భూమిని పేదలకు పంచేంతవరకు పోరాటం ఆగదని భూమిని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కునమినేని. సాంబశివరావు అన్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ భూమి లేని నిరుపేదలకు పట్టాలు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఉందని రాష్ట్రంలో ఇంటి స్దలం ఉంటే మూడు లక్షల రూపాయలు ఇస్తున్న కేసిఆర్ ఇంటి స్దలం లేనివారికి వారి సరిస్థితి ఏంది అని హెంచ్చరించారు. ఓట్ల సమాయంలో ఊరూరుకు తిరిగి ప్రజలకు ఓటర్లకు ఆశలు చూపించి ఓట్లు వేసుకొని రకం సిపిఐ కి ఉండదని సిపిఐ పార్టీ ఒక నిబంధన పార్టీ అని బిజెపి టిఆర్ఎస్ లాంటి ఓట్లు ఆడుక్కునే పార్టీ కాదని ప్రజల వైపున ఉండే ప్రజలను మెప్పు పొందే పార్టీ అని అన్నారు. ఓట్లు వేసుకున్న పార్టీలు గెలిచాక ప్రజలు మార్చాలని కమ్యూనిస్టు పార్టీ కి 98 ఏళ్ల చరిత్ర ఉందని రజాకారులను ఉరికించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని అన్నారు. పేదలకు గుడిసెలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు. జిల్లా కార్యదర్శి బిక్షపతి ఆధార్ శ్రీనివాస్ ఏఐఎస్ఎఫ్ సంతోష్ యాదవ్ ఊట్కూరి రాములు కర్రె లక్ష్మణ్ మర్రి శ్రీనివాస్ లింగారెడ్డి రాజ్‌కుమార్ శ్యామ్ సుందర్ రెడ్డి ప్రణిత్ రెడ్డి నిమ్మల మనోహర్ విజయ్ కళ బృందాల నాయకులు రాజనర్స పల్లె నర్సన్న ఆట పాటలతో ప్రజలను మైమరిపిం పాటలను సభలో అందించారు.



# నాణ్యతప్రమాణాలతో పాఠశాలల పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**-అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఐఏఎస్**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టబడిన పాఠశాలల సుందరీకరణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ అన్నారు. జనగామ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మన ఊరు మనబడి నోడల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది, జిల్లా విద్యాశాఖ అధికారితో కలిసి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలోగా మన ఊరు మనబడి కార్యక్రమంలో చేపట్టబడిన పాఠశాలల సుందరీకరణ పనులు కిచెన్‌షెడ్, గార్డెన్, మరుగుదొడ్లు, కాంపౌండ్‌వాల్, బ్లాక్ బోర్డ్స్, డైనింగ్‌హాల్స్, పెయింటింగ్స్ తదితర 12రకాల పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 176 పాఠశాలల్లో పనులు ప్రారంభించి 62పాఠవాలల్లో దాదాపుగా పనులు పూర్తికావచ్చాయని తెలిపారు. మూడవ విడతలో 25పాఠశాలలను మోడల్‌స్కూల్స్‌గా గుర్తించామని వాటి పనులను 30వ తేదీలోగా పూర్తిచేయాలని అన్నారు. జిల్లాలో ఇంకా టెండర్‌ప ఊర్తి కానివి ఎనిమిది పాఠశాలలు ఉన్నాయని, వాటికి సంబంధించిన చర్యలు వెంటనే తీసుకుని టెండర్స్ పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం సూచించిన మేరకు పాఠశాలల్లో పెయింటింగ్ వర్క్స్‌తోపాటు సైన్‌బోర్డ్స్ పూర్తి చేయాలని చెప్పారు. జిల్లాలోని మండలాల వారిగా మన ఊరు మనబడిలో ఎంపిక కాబడిన పాఠశాలల్లో జరుగుతున్న పనుల నివేదిక వెంట వెంటనే తనకు పంపించాలని, పనుల్లో జాప్యం లేకుండా సంబంధిత నోడల్ అధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది పనులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమీక్షా సమావేశంలో డీఈవో కె.రాము, పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్, ఆర్ అండ్ బి ఈఈ హుస్సేన్, ఈడీఎం దుర్గారావు, టీఎస్ డబ్ల్యు నుంచి ప్రకాష్, డీఈలు, ఏఈలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలు పట్టించుకోని పాలకులు




జఫర్‌గడ్, డిసెంబరు21 ప్రభాతవార్త :
ప్రజాసమస్యలను పాలకులు విస్మరించారని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ అన్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాసమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఇప్పటివరకు రేషన్‌కార్డులు, ఆసరా పెన్షన్‌కార్డులు ఇవ్వాలని, దళితబందుప థకం అర్హులైన వారందరికి ఇవ్వాలని, గ్రామాల్లో సీసీరోడ్లు, బీటీ రోడ్లు వేయాలని డిమాండ్‌చేశారు. తమ్మడపల్లి ఐ గ్రామంలో నిర్మించిన ఇండ్లకు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి పేదలకు పట్టాలివ్వాలని డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో ఎండి.యాకూబ్‌పాషా, రడపాక సతనతయ్య, కూరపాటి చంద్రమౌళి, మంద బుచ్చయ్య, తాడెం వెంకటయ్య, కుమార్, సమనమయ్య, లింగమ్మ, లక్షినమ పాల్గొన్నారు.

# మండల అభివృద్ధిని పట్టించుకోని శాసనసభ్యుడు

**-యువజన కాంగ్రెస్ ర్త్రాష ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి**



లింగాలఘణపురం, డిసెంబరు21 ప్రభాతవార్త :
స్థానిక శాసన సభ్యుడు తాటికొండ రాజయ్య లింగాలఘణపురం మండలంపైన సవితి తల్లిప్రేమ చూపెడుతున్నాడని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీసర దిలీప్‌రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజయ్య అనేక సందర్భాలలో లింగాలఘణపురం మండలం నాకు ఎంతో ముఖ్యమని అనేక సందర్భాలలో చెప్పిన ఎమ్మెల్యే ఈ రోజు నిజంగా మండలానికి తీరని అన్యాయాన్ని చేసినటువంటి పరిస్థితిని ఈ రోజు చూస్తున్నామన్నారు. మంగళవారం విడుదలైనటువంటి సీడీపీ ఫండ్స్‌లో లింగాలఘణపురం మండలానికి కేవలం ఐదు లక్షలు విడుదల చేయడం వల్ల మండలంపైన స్థానిక శాసనసభ్యుడికి ఇంకా ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులకు, ప్రజలపట్ల మండలం అభివృద్ధిపట్ల ఉన్న చిత్తశుద్ధి స్పష్టంగా కనబడుతుందన్నారు. ఇప్పటికైనా వ్యక్తిగత లాభాలకోసం కాకుండా మండల అభివృద్ధికోసం స్థానిక ప్రజాప్రతినిదులు పనిచేస్తే మంచిదని కోరుకుంటున్నామని తెలిపారు.

# మైసమ్మ గుడికి భూమిపూజ

రఘునాథపల్లి, డిసెంబరు21 ప్రభాతవార్త :
మండలకేంద్రంలోని స్టేషన్ ఆబాదులో శిథిలాసవ్థకు చేరుకున్న మైసమ్మ గుడి పునః నిర్మాణంకోసం బుధవారం సర్పంచ్‌పోకల శివకుమార్ ఆధ్వర్యంలో వేదపండితుడు చొల్లేటి వెంకట్ రమణ శర్మ సమక్షంలో గుడి నిర్మాణం కోసం పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ పోకల శివకుమార్ మాట్లాడుతూ ఆబాద్‌లో ఉన్న మైసమ్మ గుడి శిథిలావస్థకు చేరిందని తెలిపారు. నూతన ఆలయ నిర్మాణ పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే గ్రామంలోని అన్ని దేవతా మూర్తులకు పండుగలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ పేర్ని ఉషారవి, కోఆప్షన్ సభ్యుడు రాయపురెడ్డితోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం



పాలకుర్తి, డిసెంబరు21 ప్రభాతవార్త :
రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు శాశ్వత భవనాలు, సువిశాలమైన ప్రదేశంలో అన్నిహంగులతో సకల సౌకర్యాలతో ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు సొంత భవనాలను మంజూరు చేయగా అందులో భాగంగా రాష్ట్రపంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషితో మండలంలోని 16గ్రామపంచాయతీ కార్యాలయాలకు నూతన భవనాలను కేటాయించిన సందర్భంగా బుధవారం బీఆర్‌స్ మండలపార్టీ అధ్యక్షుడు పి.నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మండలకేంద్రం లోని రాజీవ్‌చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పి.శ్రీనివాస రావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**- జీపీల అభివృద్ధే సీఎం కేసీఆర్‌లక్ష్యం..:**

**- కొడకండ్లలో..:**

సీఎం కేసీఆర్ నూతనంగా గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ఆగ్రామపంచాయతీల అభివృద్ధికోసం కృషిచేస్తున్నారని డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. నూతన జీపీలకు మైదం చెరువుతండా, గిర్నితండా, నీలిబండతండా, సీఎంతండా, హక్యతండా, జీబీతండా, రేగులతండా జీపీ భవనాల నిర్మాణంకోసం నిధులు కేటాయిచంగా మంత్రి దయాకర్‌రావు సహకారంతో మండలంలోని ఏడు గ్రామపంచాయతీలకు జీపీ భవనాల నిర్మాణంకోసం 20లక్షలు నిధులు కేటాయించిన సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందెరామోజీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫక్షరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మేటి సోమరాములు, కుందూరు అమరేందర్‌రెడినడ, కైరోజు సత్యనారాయణ, చెంచు రాజిరెడ్డి, జాటోతు రాములునాయక్, గుగులోతు రాగ్యానాయక్, ధరావత్ రాజ్‌కుమార్, మసూరం వెంకట్‌నారాయణ, తండారమేష్ తదితరులు పాల్గొన్నారు.

**-దేవరుప్పులలో..:**

దేవరుప్పుల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జీపీలకు భవన నిర్మాణం చేయుటకు పంచాయతీరాజ్‌శాక మంత్రి దయాకర్‌రావు 11గ్రామాలకు ఒక్కో జీపీ భవనానికి రూ.20లక్షల చొప్పున నిధులు మంజూరు చేసిన సందర్భంగా మండలకేంద్రంలో సీఎం కేసీఆర్, సర్పంచ్‌లు గుగులోతు కొక్యనాయక్, ధరావత్ బాలునాయక్, బానోతు రాజన్న, వర్రె మధు, పార్టీ మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, మండల పాల్గొన్నారు.

## జనగామ వార్త



# ఖమ్మం సభకు తరలిన తెలుగు తమ్ముళ్లు



పాలకుర్తి, డిసెంబరు21 ప్రభాతవార్త :
ఖమ్మంలోజరిగే టీడీపీ పునః నిర్మాణ బహిరంగ సభకు టీడీపీ మండల అధ్యక్షుడు ల్యాబ్ వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం తెలుగుతమ్ముళ్లు తరలివెళ్లారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ అభివృద్ధికి అందరుకష్టపడి పనిచే యాలని అన్నారు. ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు టీడీపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడు హాజరవుతున్నారని, గత కొన్నిమాసాలుగా కార్యకర్తల్లో ఉన్న నిరాశ తొలగించేందుకు ఈసభ ఉపయోగపడుతుందన్నారు. సభకు తరలివెళ్లినవారిలో టీడీపీ సెల్ జిల్లాప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య, టీఎన్ఎస్ఎఫ్ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పసులాది ఉపేందర్, మండల ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్, నాయకులు రామయ్య, వెంకన్న, జితేందర్ ఉన్నారు.

**-రఘునాథపల్లిలో..:**

ఖమ్మంలో జరిగే టీడీపీ భారీ బహిరంగసభకు మండలకేంద్రం నుంచి టీడీపీ నుంచి భారీసంఖ్యలో ఖమ్మంకు బయలుదేరగా తెలంగాణ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల మల్లేశ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం సర్దార్‌పటేల్‌గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభకు మాజీ సీఎం నారాచంద్రబాబునాయుడు హాజరవుతారని, తెలంగాణ తెలుగుదేశం పార్టీకి దిశానిర్దేశం చేసే సందర్భంగా టీడీపీ శ్రేణులు కదలాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు బొక్కరామచంద్రయ్య, నకీర్త సత్తయ్య, కెతావత్ ఈర్యానాయక్, అడ్డూరి శ్రీనివాస్, మహమ్మద్ జహంగీర్, గండికోట యాదగిరి, రవి పాల్గొన్నారు.

# క్రాఫ్‌లోన్లు రెన్యువల్‌చేయించుకోవాలి



స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు21 ప్రభాతవార్త :
మండలంలోని మీదికొండ గ్రామంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టేషన్‌ఘన్‌పూర్ శాఖ వారి ఆధ్వర్యంలో డబ్ల్యుజి ఎల్‌ఆర్ బీవో 3రీజినల్ మేనేజర్ ఎండి.అలీముద్దీన్ అధ్యక్షతన మహిళా సంఘాల రికవరీ, క్రాఫ్‌లోన్ రెన్యువల్స్, ఎస్సీకార్పోరేషన్ సంబంధించిన పాడిగేదెల లోన్ల గురించి సమావేశం ఏర్పాటు చేయశారు. బుధవారం జరిగిన ఈసమావేశంలో జెఎల్జిమారీ సంస్త లోన్స్ అలాగే ఎన్‌పీఏ రికవరీల గురించి చెప్పారు. బ్యాంకు నుంచి ప్రజలకు సేవలు ఏవిధంగా అందుతున్నాయో తెలుసుకుని లోన్లతోపాటు బ్యాంకు సేవల గురించి వివరించారు. సకాలంలో క్రాఫ్‌లోన్లు చెల్లిస్తే పావుల వడ్డీ పడుతుందన్నారు. ఓటీఎస్ వన్‌టైం సెటిల్‌మెంట్ చేసుకోవాలని, ఎస్సీకార్పోరేషన్ బర్లలోన్లు పూర్తిగా చెల్లించి రెండవ విడత లోనుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఘన్‌పూర్ బ్రాంచ్ మేనేజర్ ఇ.శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ పి.కట్టస్వామి, మారిసంస్థ అధ్యక్షులు నాగరబోయిన యాదగిరి, మాజీ సర్పంచ్ నాగరబోయిన శ్రీరాములు, ఎస్‌బీఐ సీఎస్‌పీ జోగువసంతకుమార్, ఆఫీస్‌బాయ్ భూక్యభిక్షపతి, సీఏ పొన్నం రమ, చిలువేరు రజిత, జోగులావణ్య, గ్రామస్థులు జోగుబాబు,

# నోవాటెక్ కంపెనీలో ఉచిత వైద్యశిబిరం

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు21 ప్రభాతవార్త :
మండలంలోని పాము‌నూరు గ్రామశివారు గల నోవాటెక్ కంపెనీలో సంతోషి క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన శిబిరంలో డాక్టర్ కొలిపాక శివకుమార్ మాట్లాడుతూ నోవాటెక్ పత్తిగింజల ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సిబ్బందికి, కూలీలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శివకుమార్ కోరారు. కార్యక్రమలో డాక్టర్ ప్రీతి, నిర్వాహకులు కొలిపాక క్రాంతికుమార్, అజయ్, రాకేష్, ప్రదీప్, శివ సురేష్‌రెడినడ, నోవాటెక్ బృందం పాల్గొన్నారు.




## రవీందర్ సింగ్‌ను కలిసిన అరుణ్ కుమార్

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



హైదరాబాద్‌లోని పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్‌ను టియస్‌పియస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు బొడ్డు అరుణ్ కుమార్ మర్యాద పూర్వకంగా బుధవారం కలుసుకున్నారు. ఈసందర్భంగా రవీందర్ సింగ్‌కు అరుణ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంతో శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతురాలి కుటుంబానికి శ్రీధర్‌బాబు పరామర్శ

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



కాటారం మండలంలోని రేగులగూడెంలో గుడిపాటి ప్రమీల ఇటీవల మరణించగా బుధవారం వారి కుటుంబ సభ్యులను ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. ఈసందర్భంగా మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించి ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో ఎమ్మెల్యే వెంట ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుదుల వెంకటేష్**

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కాటారం మండలకేంద్రంలో బుధవారం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుడుదుల వెంకటేష్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, తాసీల్దార్ తిప్పర్తి శ్రీనివాస రావుకు వినతిని సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై ఏడున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీని రాష్ట్ర వ్యాప్తంగా, జిల్లా వ్యాపంతగా బడుగు బలహీన వర్గాలకు అందిస్తామన్న సంక్షేమ ఫలాల అమలుకు నోచుకోలేదని వెంకటేష్ మండిపడ్డారు. సిపిఐ పిలుపు మేరకు నిరసన కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడంచారు. ప్రజా సమస్యలను వినతి ద్వారా రాష్ట్ర సర్కార్‌కు తెలియపరిచి వీలైనంత వరకు సమస్యలు పరిష్కరమయ్యే విధంగా కృషి చేయాలని ఆందోళన కార్యక్రమాల రూపంలో ప్రభుత్వానికి తెలియజేస్తున్నట్లు వారు ప్రకటించారు. ఈఆందోళన కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి**

**-జాదరావుపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**



కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్ధతు ధర పొందాలని పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కాటారం మండలంలోని జాదరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలో పిఏసిఎస్ ఆధ్వర్యం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఛైర్మన్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..రైతులు మధ్య దళారులను నమ్మి ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించడం వల్ల రైతుల బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా ధాన్యం డబ్బులు జమ అవుతాయని అన్నారు. కావున రైతులంతా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈకార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, సీఈఓ ఎడ్ల సతీష్, డైరెక్టర్‌లు హిమాకర్, బండి రమేష్, దుర్గం మల్లయ్య, లచ్చిరెడ్డి, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గోపాలపూర్ రోడ్డును పరిశీలించిన పట్టు మధు

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో కోతకు గురైన గోపాలపూర్ రోడ్డును బుధవారం బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పరిశీలించారు. కురిసిన వర్షాలకు రోడ్డు కోతకు గురైందని దీంతో గోపాలపురం వాసులకు, ప్రజలకు రవాణా చేయాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. దీంతో స్పందించిన పుట్ట మధు ప్రజా రవాణా మెరుగుపడే విధంగా వెంటనే మరమ్మతు పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు భూపెల్లి రాజు, రేగులగూడెం ఎంపిటీసీ బండం రాజమణి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## గర్భిణీలు ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలి

**-ఎంపిపి రత్నం సుబద్ర**

**-కేసిఆర్ న్యూట్రీషన్ కిట్ల అందజేత**

మహముత్తారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మహముత్తారం మండలకేంద్రంలోని పిహెచ్‌సీలో అర్హులైన గర్భినీ స్త్రీలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసిఆర్ న్యూట్రీషన్ కిట్‌లను వైద్యాధికారి డా.గోపినాథ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ముఖ్య అతిధులుగా జెడ్పీటీసీ శారధ, ఎంపిపి రత్నం సుబద్ర హాజరై గర్భిణీలకు కేసిఆర్ న్యూట్రీషన్ కిట్‌లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాన్ని గర్భిణీలు వినియోగించుకొని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని అన్నారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ సోమ శాంత కుమార్, ఎంపిటీసీలు శ్రీపతి సురేష్, కోడి అర్జున్, పుట్టపాక రాధ, రైతుబంధు మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్, డాక్టర్‌లు గోపినాథ్, అరుణ, సిహెచ్ఓ విద్యాసాగర్, ఇంచార్జ్ సూపర్‌వైజర్ సూర్యకళ, స్టాఫ్‌నర్స్ గీతాంజలి, ఫార్మసిస్ట్ భాగ్యలక్ష్మీ, డిఈఓ సుమన్, ఏఎన్ఎంలు, ఆశవరకర్‌లు, గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



## చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త



కాటారం మండలం ధన్‌వాడకు చెందిన భూపెల్లి రాజు మహదేవపూర్ మండలకేంద్రంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తండ్రి ఉమ్మడి రాష్ట్ర మాజీ శాసనసబాధిపతి శ్రీపాదరావుపై అసభ్యకరంగా మాట్లాడారని ఆరోపిస్తూ కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావుకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో తెలిపారు. వారితో పాటు ఎంపిపి పంతకాని సమ్మయ్య, చీమల వెంకటస్వామి, గద్దె సమ్మిరెడ్డి, కొట్టె శ్రీహరి, కుమ్మరి అశోక్, కడారి విక్రమ్, దుర్గం రాజబాపు, ఆకుదారి ప్రభాకర్, బండారి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## నేడు జక్కు దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ

కాటారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో శ్రీ ఆనంద ధర్మ శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ దంపతుల ఆధ్వర్యంలో అయ్యప్ప మహ పడిపూజ, భిక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు ఎలుబాక సుజాత బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున అయ్యప్ప ధీక్షాపరులు, భక్తులు హాజరై స్వామివారి కృపకు పాత్రలు కాగలరని కోరారు.

## మహనీయుల స్ఫూర్తితోనే ముందుకు సాగాలి

**-జెడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**

మహముత్తారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

మహనీయుల స్ఫూర్తితోనే ముందుకు సాగాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జెడ్పీ ఛైర్‌ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. బుధవారం మహముత్తారం మండలకేంద్రంలో పుట్ట లింగమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన మహిళా చైతన్య మాసోత్సవాల్లో భాగంగా మంథని మున్సిపల్ ఛైర్‌ఫర్సన్ పుట్ట శైలజతో కలిసి హాజరయి మాట్లాడారు. అట్టడుగు వర్గాల కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయులే స్ఫూర్తితోనే ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా చదువు విలువ తెలుసుకొని ఆడపిల్లలకు చదువు చెప్పించాలన్నారు. మహిళల్లో చైతన్యం నింపేందుకై పూలే దంపతులు పోరాటం చేశారన్నారు. మహనీయుల చరిత్రను తెలుసుకుంటేనే చరిత్ర సృష్టిస్తామని వారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మహిళా నియోజకవర్గ నాయకురాలు కేదారి గీత, బిఆర్ఎస్ మండల అధ్యక్షురాలు లింగమల్ల రామాదేవి, మహముత్తారం సర్పంచ్ మండల లత, బిఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి తహసీల్దార్‌కు సేవా రత్న అవార్డు



భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
తెలంగాణ రెడ్ క్రాస్ సొసైటి జయశంకర్ భూపాలపల్లి తహసీల్దార్ ఎండి ఇక్బాల్‌కు సేవా రత్న అవార్డును ప్రకటించగా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అట్టి అవార్డును అందజేశారు. భూపాలపల్లి తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఎండి ఇక్బాల్ చేస్తున్న సేవలను గుర్తించిన రెడ్ క్రాస్ సొసైటి ప్రతి ఏటా మాదిరిగా అవార్డులను ప్రకటించింది. ఇందులో భాగంగా ఎండి ఇక్బాల్‌కు సేవా రత్న అవార్డును అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటి జయశంకర్ భూపాలపల్లి జిల్లా చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్, మెంబర్స్ కూసుమ క్రిష్ణమోహన్, బిల్ల రాజిరెడ్డి పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తహసీల్ధార్ కార్యాలయం ముందు సీపీఐ ధర్నా

భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భూపాలపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం సీపీఐ ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోటపలుకుల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని, అర్హత కలిగిన వారందరికి డబుల్ బెడ్ రూంలను కేటాయించాలని, కేజీ టు పీజీ విద్యను అమలు చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు క్యాతరాజు సతీష్, సోతుకు ప్రవీణ్, మాతంగి రాంచందర్, పూరేల్ల శ్రీనివాస్, దోర్నాల తిరుపతి, నేరేల్ల జోసప్, వేముల శ్రీకాంత్, సాయి పాల్గొన్నారు.

## కీట్లను సద్వినియోగం చేసుకోవాలి



రేగొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త
తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లను గర్భిణి, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్‌సి డాక్టర్ విష్ణువర్ధన్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని పిహెచ్‌సి ఆవరణలో కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సురేందర్‌గౌడ్, సర్పంచ్ ఏడునూతల నిశీధర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు పున్నం రవి, మైస బిక్షపతి, సిహెచ్‌ఓ దండ లింగారెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ సుధా, రాము తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారాన్ని పొందే హక్కును వినియోగించుకోవాలి



చిట్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త
ప్రతి వినియోగదారుడు నాణ్యతలేని వస్తువులను కొనుగోలు చేస్తే నష్టపరిహారం పొందే హక్కులపై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ వినియోగదారుల సమాచార కేంద్రం అద్యక్షుడు ప్రొఫేసర్ రతన్‌సింగ్ ఠాకుర్, జాతీయ ఉత్తమ ఉపాద్యాయ అవార్డు గ్రహిత వల్లంపట్ల నాగేశ్వర్ రావులు అన్నారు. వినియోగదారుల జాతీయ దినోత్సవాలను పురస్క రించుకొని మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో సదస్సు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంకు ప్రిన్సిపాల్ శేఖర్ అద్యక్షత వహించగా జయ శంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల అద్యక్షుడు మల్లయ్య, విజయరావు తదితరులు పాల్గొన్నారు.

## గోడ పత్రికను విడుదల చేసిన అధికారులు



భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 8,9 తరగతి బాలబాలికలకు ఆంగ్ల నైపుణ్యం సంపాదించుటకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించే గోడ పత్రికలను బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి ఎం రాజేందర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యంను పెంపోందించుటకు కృషి చేయాలని కోరారు. పాఠశాల విద్య స్థాయిలో ఈనెల 29న, మండల స్థాయిలో జనవరి 7, జిల్లా స్థాయిలో జనవరి 22, రాష్ట్ర స్థాయిలో ఫిబ్రవరి 13న పోటీలు నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ లక్ష్మణ్, నవనీత్‌కుమార్, రమేష్, అమరేందర్‌రెడ్డి, శంకర్రావు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం



గణపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త
మండల కేంద్రంలో ప్రసిద్ది గాంచిన శ్రీ పట్టాభి రామస్వామి దేవాల యంలో బుధవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనం గా నిర్వహించారు. ఉదయం గణ పతి పూజతో ప్రతి ష్టాపన కార్యక్రమాన్ని వేదపండితులు శ్రీమాన్ గోవర్ధన దుర్వాస ఆచా ర్యులు, వేణుగోపాలచార్యులు, శ్రీనివాసాచార్యులు, సముద్రాల సంపత్ చార్యులు హోమం నిర్వహించారు. ప్రతిష్టాపన కార్యక్రమం రంగు పుష్పలత ముక్తీశ్వర్ దంపతుల చేతుల మీదుగా జరిగింది. ఈ కారయ్రక్రమంలో జంగిలి శ్రీనివాసరావు, వెనిశెట్టి పంచాక్షరయ్య, రాజకుమారి దంపతులు వెనిశెట్టి హరికచంద్రకాంత్, శ్రీరాం సౌమ్య భానుచందర్, పాత కవితవిజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీగా శశికళ



కోల్‌బెల్ట్, డిసెంబర్ 21, ప్రభాతవార్త
ఐఎన్‌టియుసి సింగరేణి ఏరియా ఆస్పత్రి ఫిట్ సెక్రటరీగా కల్లేపల్లి శశికళ, అసిసెంట్ ఫిట్ సెక్రటరీగా ఎస్కే మహబూబి, డిస్పెన్సరీలకు ఇంచార్జిగా డి సదయ్యను నియమించినట్లు భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య తెలిపారు. నాయకులు అండెం రఘుపతిరెడ్డి, సిరంగి రాజ య్య, వేణుగోపాల్, శ్రీనివాస్, రాజు, భాస్కర్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## గ్రంధాలయంకు నూతన భవనం సిద్ధం చేయాలి

### సమీక్షలో జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా



భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
జనవరి మొదటి వారంలో గ్రంధాలయానికి నూతన భవనం సిద్దం ఏయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సింగరేణి అధికారులను సూచించారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్ధిక సహాయం



చిట్యాల, డిసెంబర్ 21, ప్రభాతవార్త
మండల కేంద్రానికి చెందిన గొల్కోండ రమేష్ ఇటివల విద్యుత్ షాక్‌తో మృతి చెందగా వారి కుటుంబాన్ని ఆదుకోవటం కోసం 2006 పదవ తరగతికి చెందిన స్నేహితులు బుధవారం విరాళాలు సేకరించి అందజేశారు. సేకరించిన రూ. 17 వేలను గొల్కోండ రాజుకు అందజేశారు. ఈకార్యక్రమంలో చింతల మహేందర్, చింతకింది సతీష్, పోతారపు మహేష్, కోల్ల అశోక్, కోడెల నరేష్, ఆరేపల్లి నాగేంద్రబాబు, రాయిని శ్రీకాంత్, ఉయ్యాల రమేష్, ఎండి చాంద్‌పాష, కమ్మగాని బాలక్రిష్ణ, తిరుపతి, కటుకూరి కుమార్, అనుపరాజు, మాస్ సతీష్ పాల్గొన్నారు.

## ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన సింగరేణి జీఎం



భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
సింగరేణి ఆవిర్భావ వేడుకలు ఈనెల 23న నిర్వహిస్తున్నందున చేపడుతున్న ఏర్పాట్లను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించే వేడుకల్లో భాగంగా స్టాల్స్, సేవా సమితి తయారు చేసిన వస్తువుల విక్రయశాల ఏర్పాటుతో పాటు సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల కోసం చేస్తున్న ఏర్పాట్లు పరిశీలన చేశారు. సింగరేణి డే సందర్భంగా కార్మిక కుటుంబాలతో పాటు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరు అయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం వెంకటయ్య, అధికారులు రామలింగం, రమేష్‌బాబు, అజ్మీర తుకారాం, బాలరాజు, ఎండి షరీఫ్, శ్యాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

## కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా
తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న విద్య, వైద్య రంగంలో చేస్తున్న సేవలను మనస్పూర్తిగా అంగీకరిస్తామని, కాంగ్రేస్ హయాంలో అర్బన్ హెల్త్ సెంటర్‌లను ఏర్పాటు చేయటం జరిగిందని మంథని ఎంఎల్ఎ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీధర్‌బాబు మాట్లాడారు. మహాదేవ్‌పూర్ ఆసుపత్రిలో డిప్యూటేషన్ మీద మహిళా డాక్టర్ వేరోక చోటికి వెళ్లగా ఆరోగ్య శాఖ మంత్రికి పలుమార్లు వివరించటం జరిగిందని, ఈ ఆసుపత్రికి వచ్చిన డాక్టర్‌ను ఇతర ప్రాంతాలకు పంపటం వలన వైద్య సేవలు అందటం లేదని అన్నారు. వరదల వల్ల రోడ్లు, బ్రీడ్జీలు ప్రమాదకరంగా మారాయని, మరమ్మతు కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కోరారు.

## వైకుంఠ ఏకాదశి అంతరాలయంలో అర్చన సేవలు



భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త
తపాల శాఖ ద్వారా వైకుంఠ ఏకాదశి అంతరాలయంలో ప్రత్యేక అర్చన సేవలను చేసుకునే సదూపాయం కల్పించటం జరిగిందని భూపాలపల్లి తపాల శాఖ పర్యవేక్షకులు భూక్య విజయ్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 2వ తారీఖు నుండి ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని వైష్ణవ దేవాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా భగవంతున్ని దర్శనం చేసుకునే అవకాశం భక్తులకు కులుగుతుందన్నారు. ఈ రోజు అంతరాయలయ దర్శనం కాని అర్చన సేవలు వైష్ణవ దేవాలయాల్లో అవకాశం ఉండదు. తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు తపాల శాఖ సౌజన్యంతో మన తెలంగాణ తపాల సర్కిల్ జనవరి 2న వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అంతరాలయంలో అర్చన సేవను భక్తులకు యాదాద్రి లక్ష్మినరసింహాస్వామి దేవాలయం, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం, ధర్మపురి లక్ష్మినంసింహస్వామి దేవాలయంలో రూ. 210కే అవకాశం కల్పించటం జరిగిందన్నారు. భక్తులకు అర్చన సేవలో భాగంగా పుసుపు, కుంకుమ, మిస్రీ, కిస్మిస్, కాజు, అక్షింతలు, దేవుని లామినేషన్ ఫోటో తపాల శాఖ ద్వారా పోస్ట్ ద్వారా భక్తుల ఇంటి అడ్రస్‌కు పంపబడుతుందని వెల్లడించారు. ద్వారా భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# బంధం చెరువుపై రియల్ ఎస్టేట్ వ్యాపారం

- చెరువు మత్తడి కింది భాగం కబ్జా
- అన్యాక్రాంతమవుతుంటే అడ్డుకట్ట లేదా?

*మహబూబాబాద్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*

అనేక సంవత్సరాలుగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోనే బంధం చెరువు (కురవి గేటు) కట్ట కింది భాగంతో పాటు అలుగు పోసే మత్తడి వాగు పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చదును చేసి ప్లాట్లుగా మారుస్తున్నారు. ఇదంతా గత కొన్ని రోజుల నుండి యథేచ్ఛగా కొనసాగుతుంది. ఇదే ప్రాంతం నుండి జిల్లా స్థాయి అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు నిత్యం కురవి మండల కేంద్రానికి, సాలార్ తండ సమీపంలో నిర్మాణమవుతున్న నూతన కలెక్టర్ కార్యాలయానికి వచ్చి పోతూ ఉంటారు. అలాంటి సమయంలో కూడా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు బంధం చెరువు కట్ట క్రింది భాగంలో ఉన్న భూమి అన్యాక్రాంతమై ప్లాట్లుగా మారినప్పటికీ కనబడకపోవడం ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే బంధం చెరువుతో పాటు నిజాం చెరువు కూడా రోజు రోజుకూ కొంతమంది వ్యాపారుల కనుసైగలల్లో అన్యాక్రాంతమవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సమయంలో అధికారులు అన్యాక్రాంతమవుతున్న చెరువు, కుంటలను కాపాడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రానున్న రోజుల్లో కనుమరుగయ్యే ప్రమాదముంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో కొంతమంది అధికార పార్టీకి చెందిన నాయకులు చెరువు కట్ట కింది భాగంలో ఉన్న భూములను దర్జాగా కబ్జా చేసి పట్టాపగలే ప్రజలు చూస్తుండగానే యంత్రాలతో చదును చేసి అమ్మకానికి సిద్ధం చేశారని చర్చించుకుంటున్నారు. చెరువు కట్ట, మత్తడి కింది భాగంలో సుమారు 30 ఫీట్లు ఉండాలని అంతేకాకుండా వర్షపు నీరు మత్తడి ద్వారా ప్రవహించే క్రమంలో నీరు ఎటువైపు వెళ్లకుండా నీరు వెళ్లే వాగును చదును చేశారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని కబ్జాకు గురవుతున్న చెరువును, కుంటలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



**బంధం చెరువును పరిశీలిస్తాం**
**నీటిపారుదల శాఖాధికారి కిషోర్**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కురవి గేటు సమీపంలో ఉన్న బంధం చెరువు కట్ట కింది భాగంతో పాటు మత్తడి పోసే ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటాం.

## ఈ నెల 24న వినియోగదారుల సదస్సు

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*

అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 24న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించడం జరుగుతుందని జిల్లా వినియోగదారులు సమాచార కేంద్ర కన్వీనర్ ఇంజమూరి సుధాకర్ బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని వినియోగదారులందరూ హాజరు కావాలని కోరారు.

## టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*



ఉమ్మడి వరంగల్ జిల్లా బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ అడ్వైజర్ కమిటీ సభ్యులుగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన షేక్ ఆసిఫ్ అలీ (ఫకీర్) తో పాటు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, గూడూరు మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన పొన్నాల యుగంధర్‌లు బుధవారం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎన్నికకు సహకరించిన మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పొన్నాల యుగంధర్ మా అసోసియేషన్ బొడ్డుపల్లి ఉపేంద్రం కమిటీ సభ్యులతో కలిసి తన నివాసంలో ఘనంగా సన్మానించారు.

## స్వర్ణకారులు అంకిత భావంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

*మహబూబాబాద్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*

ప్రజలు ప్రతిరోజు బంగారు నగలు కొనుగోలు చేస్తుంటారని అలాంటి సమయంలో స్వర్ణకారులు నమ్మకం కలిగేలా అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కిరాణ వర్తక సంఘం భవనంలో జిల్లా స్వర్ణకారుల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామోజు భిక్షపతి, నూతన అధ్యక్షులు మొత్కూరి శంకర్, ప్రధాన కార్యదర్శి ఎర్రోజు కృపాకరాచారి, కోశాధికారి తుమ్మనపల్లి నాగేంద్రాచారి, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అర్చన సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్ సైదా నాయక్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*

జనవరి 02న ముక్కోటి వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్ని వైష్ణవ దేవాలయాల్లో ఉత్తర ద్వారము ద్వారా భగవంతుని దర్శనం చేసుకునే అవకాశం భక్తులకు కలుగుతుందని తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్ సైదా నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తపాలా శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ దేవాదాయ, ధర్మాదాయ శాఖ, తపాలా శాఖ సౌజన్యంతో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని యాదాద్రి లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయం, భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం, ధర్మపురి లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయాల్లో కేవలం 210 రూపాయలకే అంతరాలయంలో అర్చన సేవలు భక్తులకు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పాఠశాలల అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన

**అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్**

*మహబూబాబాద్, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*



మన ఊరు మన బడి పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో మన ఊరు మన బడి పాఠశాలల అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి పనులలో జాప్యం చేయకుండా వేగవంతం చేయాలని, మరుగుదొడ్లు, ప్రహరీగోడ, వంటగది, ఇతర పనుల ప్రగతిపై అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలలో సర్పంచుల సహకారం ఉండడం లేదని, తద్వారా పనులలో జాప్యం ఏర్పడుతుందని, ఇంజనీరింగ్ అధికారులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కరిస్తామని, ప్రతి రోజు పనులను క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఎంపీడీవో, సర్పంచులతో పనులను పరిశీలించాలని తెలిపారు. ఈ సమీక్షలో అధికారులు నరేందర్ రెడ్డి, నర్సింగ్ నాయక్, శ్యాంసింగ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు బయల్దేరిన టిడిపి శ్రేణులు

*కురవి, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*

తెలంగాణ టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభకు బుధవారం మండల కేంద్రం నుండి భారీగా నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా డోర్నకల్, మహబూబాబాద్ ఇంచార్జి సునీత మంగీలాల్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఖమ్మంలో నిర్వహించే సభకు టిడిపి శ్రేణులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంటు టిడిపి అధ్యక్షులు కొండపల్లి రామచంద్రరావు, మండల టిడిపి అధ్యక్షులు పేరం వీరస్వామి, రొట్టెల లింగయ్య, ఉపేందర్, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని పరామర్శిస్తున్న దేవస్థాన చైర్మన్ బదావత్ రామునాయక్



*కురవి, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*

ఇటీవల మోకాలుకు శస్త్ర చికిత్స చేయించుకొని స్వగృహానికి వచ్చిన డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్‌ను కురవి దేవస్థాన చైర్మన్ బదావత్ రామునాయక్, ఆలయ అర్చకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంత్, శ్రీనివాస్‌లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీర్వదించారు. రెడ్యా నాయక్ ఆరోగ్యంగా ఉండి మండల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవలో ముందుండాలన్నారు. అదేవిధంగా మండల జర్నలిస్టుల బృందం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి నిరుపేదలకు అండగా ఉండి మరిన్ని సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్యనారాయణ, నాయకులు నాగిరెడ్డి, తుకారాం నాయక్, విజయ్, భద్రయ్య, మండల జర్నలిస్టులు పూర్ణాచారి, బేతమల్ల సహదేవ్, పెనుగొండ నాగేందర్, రవీంద్రా చారి, రోశయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం అందించాలి

*కురవి, డిసెంబర్ 21, (ప్రభాతవార్త):*

మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పాటు రైతులకు ఋణమాఫీ చేయాలని బుధవారం మండలంలోని తహశీల్దారు ఇమ్మాన్యుయల్‌కి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పాటు, స్వంత ఇంటి స్థలం ఉన్నవారికి డబుల్ బెడ్‌రూం నిర్మించడంతో పాటు రైతులకు లక్ష రూపాయలు ఋణమాఫీ చేయాలన్నారు. దళితబంధు పథకాన్ని అర్హులైన వారికి కలెక్టర్ ద్వారా పంపిణీ చేయాలని మూడవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో పాటు, కురవి దేవస్థానాన్ని పర్యాటక కేంద్రంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, సారయ్య, నాగేశ్వరరావు, వెంకన్న, మహేష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి

*నెక్కొండ, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు తమవంతు కృషి చేయాలని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహిత, వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య అన్నారు. బుదవారం గుండ్రపల్లి గ్రామ పోచమ్మ దేవాలయం ఆవరణంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సారగాని శ్రీకాంత్ హైదరాబాద్ చేతుల మీదుగా పలు రకాల పండ్ల, మొక్కలు, వివిధ రకాల పూల మొక్కలు వాటితో పాటు మామిడి, మర్రి, నిద్ర గన్నేరు, బహుగుణ తండేడు లాంటి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వన ప్రేమికుడు సమ్మయ్య తన విలువైన జీవితనం పర్యావరణ పరిరక్ష నిమిత్తం కోసం అంఖితం చేశాడన్నారు. గత 20 సంవత్సరాల కాలంగా జిల్లా వ్యాప్తంగా సుమారు 30 పూల మొక్కలు నాటి పార్లమెంట్ సభ్యులు శ్రీ సంతోషన కుమార్ చేతుల మీదుగా గ్రేన్ ఇండియా చాలెంటజ్ అవార్డు తీసుకొని మరింత తన లక్ష్యాన్ని పటిష్ట పరుచొని ముందుకు సాగిపోతున్నాడన్నారు. సమ్మయ్యను సమాజంలో ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లావుడ్య రమేష్‌చౌహాన్, ప్రిన్సిపాల్ ఆఫ్ సమత, ఐటిఐ కళాశాల తొర్రూరు, పట్ల కర్ణాకర్, స్కూల్ ఆఫ్ అసిస్టెంట్ సంగని వెంకన్న, బిజినెస్ రాజేష్ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# తొందరగా యుగాంతం కావాలి,మళ్ళీ పుట్టాలి

### స్వార్ధం లేని మనిషిగా జీవించాలి

### : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

*నెల్లికుదురు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

మనిషి,మనిషిలో స్వార్ధం పెరిగిందని, కుట్రలు, కుంతంత్రాలతో జీవన విధానంతోపాటు, ఒకరిపై ఒకరికి నమ్మకం లేకుండా పోతుందని, ఇవన్నీ చూస్తుంటే నాకైతే తొందరగా యుగాంతమై, ఏలాంటి కలుషితం లేని మనుష్యుల మద్య మళ్ళీ పుట్టాలని ఉందని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ వేదాంతం వెల్లబుచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో డిసెంబర్ 25 క్రిస్‌మస్ పర్వధినాన్ని పురష్కరించుకుని ప్రభుత్వం క్రిస్టియన్ లకు అందచేస్తున్న దుస్తుల పంపిణీ కార్యక్రమం స్థానిక తహశీల్దార్ యోగీశ్వర్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మాట్లాడుతూ.....మనిషి ఆశాజీవి ఎన్ని ఉన్నా, ఇంకా కావలనే ఉంటుందనే అశవెంటాడుతూనే ఉంటుందన్నారు. అసలు మనం ఏమిటీ ? మానవుడు ఏలా పుట్టాడో చరిత్ర తెల్సుకోవాలన్నారు.హిందువైనా, క్రిస్టియన్ ఐనా, సిక్కులు, జైనులైనా, ముస్లీంలైనా అందరిలో రక్తం ఎర్రగానే ఉంటుందని, మతాలు వేరైనా అశయం ఒక్కటిగా ఉండాలన్నారు. ఇప్పుడు నీరు మాత్రమే కొనుగోలు చేసుకుని తాగుతున్నామని, కొన్ని రోజులైతే కాలుష్యం లేని గాలికోసం అక్సిజన్‌ను కొనుక్కుని కొనివీవుపై వేసుకుని తిరిగే రోజులోస్తాయన్నారు. మనిషిని, మనిషిగా ప్రేమించడం నేర్చుకోవాలన్నారు. స్వార్ధం వీడి తోటి వారికి సహాకరించడం నేర్చుకోవాలని, జ్ఞానెంటి జీవితాలకు అశలు ఎందుకన్నారు. బైబిల్, ఖురాన్ ఐనా, హిందు గ్రంధాలైన, సిక్కు గ్రంధాలైనా అన్ని కూడ తోటివారికి సహకరించాలని, ప్రేమించాలనే చెప్తున్నాయన్నారు. గతంలో ఎమ్మెల్యేను చూడటానికి,ప్రజా సమస్యలు చెప్పుకోవడానికి ప్రజలు తిరిగినప్పటికి ఎమ్మెల్యే కనిపించే వారు కాదని, తాను మాత్రం అందుకు బిన్నంగా 24గంటలు ప్రజా సమస్యలను తీర్చడంకోసం సిద్దంగా ఉంటు ప్రజలకోసం చూస్తున్నామన్నారు. తాను ఎమ్మెల్యేగా నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, ప్రజాసమస్యలను తీర్చడంకోసం కృషిచేయడంతోపాటు,ప్రజల ఆరోగ్యాలను కపాడుకోవడం కోసం తన సతీమణి జిల్లాలో వైద్య సేవలందిస్తు, ఏకంగా మా కుటుంబం మొత్తం ప్రజాసేవకు అంకితమయ్యామన్నారు. గతంలో ఏ పాలకులు ప్రజలను పండుగలను పట్టించుకోలేదన్నారు. మహనీయుడు తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఅర్ హిందువులు, ముస్లీంలు, క్రిస్టియన్‌లను అని చూడకుండా అన్ని పండుగలకు ప్రభుత్వ కానుకగా బట్టలను,పెండ్లైనా ఇంటిలో పెద్దదిక్కుగా కళ్యాణలక్ష్మి అందిస్తు ప్రజల హృదయాల్లో కేసిఅర్ నిలిచారన్నారు.అనంతరం మండలంలోని వివిద గ్రామాల్లోని 70మంది కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి



ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు,స్ధానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపిటీసి వెన్నాకుల వాణిశ్రీనివాస్, జిల్లా మైనార్టీ శాఖ అధికారి శ్రీనివాస్‌రావు, నెల్లికుదురు,శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్లు కాసం లక్ష్మారెడ్డి,గుండా వెంకన్న,ఎంపిటీసి ఫోరం,సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, బీముడు, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్‌యాదవ్, తెరాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,యాసం రమేష్, వివిద గ్రామాల సర్పంచ్‌లు, పాస్టర్లు, లబ్దిదారులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**దంతాలపల్లిలో:** దంతాలపల్లి : ఈ నెల 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని నిరుపేదలైన క్రైస్తవులకు ప్రభుత్వం పండుగ కానుకగా దుస్తులను పంపిణీ చేసిందని జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో తహశీల్దార్ శివాని అధ్యక్షతన దంతాలపల్లి, నర్సింహుల పేట మండలాలకు సంబంధించిన నిరుపేదలైన క్రిస్టియన్లకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మతాలకతీతంగా ప్రతి పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని, గతంలో సీమాంధ్ర పాలనలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల పండుగలు కనుమరుగయ్యాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వోలాద్రి ఉమ, ఎంపీడీవో గోవిందరావు, ఎస్సై జగదీష్, పాస్టర్లు డేవిడ్, జైరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం తండ్లాట

### -ఖాళీ బిందెలతో మహిళల నిరసన

### -నీటి కోసం అరిగోస పడుతుంటే పట్టింపేది..

### -సమస్య పరిష్కరించాలని వేడుకోలు

*మల్హార్‌రావు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్లలోని ఆమ్లెట్ గ్రామమైన శాత్రాజ్‌పల్లిలో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కరించాలని ఆపల్లే మహిళలు బుధవారం ఖాళీ ఇబందెలతో నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఇంటి ఇంటికి మిషన్ భగీరథ నీరు ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ గ్రామాల్లో మాత్రం త్రాగునీటి సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. రెండు నెలలుగా నీటి కోసం అరిగోసపడుతున్నామని అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిమార్లు విన్నవించినా ఫలితం మాత్రం శూన్యంగా మారిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి త్రాగునీటి కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

## సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి మాలోతు రవీందర్ డిమాండ్ చేసారు. సిపిఐ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా బుధవారం గూడూరు తహసిల్దార్ అశోక్‌కుమార్‌కు ఆయన వినతిపత్రం అందజేసారు. అర్హులైన పేదలందరికి ఇళ్ల నిర్మాణాల కొరకు రూ.5 లక్షలు విడుదల చేయాలని, మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలు లబ్ది పొందేలా చర యలు తీసుకోవాలని, ధరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, నిరుద్యోగులకు భృతిగా నెలకు రూ.3వేలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని తన వినతిపత్రంలో కోరారు. అసంపూర్తిగా ఉన్న ఎన్‌హెచ్ రహదారి నిర్మాణానికి వెంటనే చర్యలు చేపట్టాలని, మండలంలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న భీమునిపాదం ప్రాంతాన్ని అదే స్థాయిలో మౌలికంగా అభివృద్ధి పరచాలని డిమాండ్ చేసారు.

## అప్రమత్తతో విధులు నిర్వర్తించాలి

### -జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి

*మహదేవపూర్(కాటారం), డిసెంబర్ 21, ప్రభాతవార్త*

పోలీసులు నిత్యం అప్రమత్తతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్‌పి జే.సురేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్‌లోని వివిధ గదులను, రిసెప్షన్ సెంటర్, ఉమెన్ హెల్ప్ డెస్క్‌లను పరిశీలించారు. స్టేషన్‌లోని సిబ్బంది పనితీరు, వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లకు సంబంధించిన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, రోడ్డు ప్రమాదాలు, మిస్సింగ్ కేసులు, దొంగతనాలు మొదలైన ఇతర కేసులను విశ్లేషించి, ఆయా కేసులతో తగిన సూచనలు, సలహాలు ఎస్పీ తెలియజేశారు. కేసుల ఫైళ్లను పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. దొంగతనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, దొంగతనాలు, మిస్సింగ్ కేసులలో టెక్నాలజీ ఉపయోగించి చేధించాలని ఆదేశించారు. అలాగే స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుల పట్ల సానుకూలంగా స్పందించి వారి మనసులో అభద్రతాభావాన్ని, పోలీస్ శాఖ పట్ల విశ్వాసాన్ని పెంపొందించేలా పని చేయాలన్నారు. మండలంలో శాంతిభద్రతలు, మావోయిస్టుల కదలికలపై ఎస్ఐ రాజ్ కుమార్‌ని అడిగి తెలుసుకొని, గోదావరి పరివాహక ప్రాంతాలపై డేగ కన్ను వేయాలని ఎస్‌పి ఆదేశించారు. ఎస్‌పితో పాటు కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్, సిసి ఫసియుద్దీన్ పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ దళితబంధు ఇవ్వాలి

*బయ్యారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



అర్హులైన దళితులరందరికీ దళితబంధు పథకం అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ డిమాండ్ చేసారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బయ్యారం మండల కేంద్రంలోని తహసిల్ కార్యాలయం ముందు సిపిఐ మండలపార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని, స్థలాలు లేని వారికి స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ పథకాలన్నింటికి కూడా లబ్దిదారుల ఎంపికను గ్రామసభల ద్వారా చేపట్టేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. లబ్దిదారుల ఎంపికలో రాజకీయ ప్రమేయం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు గంగరబోయిన నాగరాజు, వీరన్న, బిచ్చా, మమేందర్, రాజు, వీరమల్లు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలివ్వాలి : సిపిఐ

*నెల్లికుదురు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

అర్హులైన గిరిజనులకు పోడు భూములకు పట్టాలివ్వాలని,ఇలా అనేక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఐ జిల్లా పార్టీ పిలుపు మేరకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందచేసినట్లు సిపిఐ మండల కార్యదర్శి వరిపెల్లి వెంకన్న తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....అర్హులైన గిరిజనులకు దళితబంధు అమలు చేయాలని, రేషన్‌కార్డులు అందచేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందచేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకుల చిర్ర వెంకన్న, యాసం వెంకన్న, చిర్ర సత్యనారాయణ, తూటి వెంటక్‌రెడ్డి, గార అనీల్, నాగన్న, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# డేంజర్ కార్నర్‌పై కన్నేసారు

**'వార్త' కథనానికి స్పందన**

**వాహనాల వేగం తగ్గించేందుకు ఏర్పాట్లు**

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

జాతీయ రహదారిపై గూడూరు పట్టణంలోని నడి బొడ్డున ప్రమాదకరంగా మారిన మూల మలుపుపై అధికారులు దృష్టి సారించారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా చేపట్టిన రోడ్డు వెడల్పు పనులను ఈ మూలమలుపు వద్ద అర్థాంతరంగా వదిలివేయడం వల్ల తరచుగా చోటు చేసుకుంటున్న వాహన ప్రమాదాలు పట్టణవాసులను ఆందోళనకు గురి చేస్తునా న్నయి. నెల రోజుల వ వ్యవధిలోనే భారీ లోడ్స్‌తో వెళుతున్న రెండు వాహనాలు ఈ మూలమలుపుపై పడిపోయిన సంఘటనలు స్థానికులను ఉలికిపాటుకు గురిచేయాయి. ఈ రెండు ప్రమాదాలు కూడా జనం రద్దీలేని తెల్లవారుజాము సమయాల్లో జరగడం వల్ల ఎలాంటి ప్రానష్టం జరగపోయినా ఈ ప్రాంతవాసులను భయాందోళనలకు గురి చేసాయి. ఈ పరిస్థితులను ఉటంకిస్తూ ఈనెల 19న 'డేంజర్‌గా మారిన కార్నర్-ప్రమాదాలపై పట్టింపేది..?' అన్న శీర్షికన 'వార్త' కథనాన్ని ప్రచురించింది. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. ఈమేరకు స్థానిక




తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎస్ఐ సతీష్‌గౌడ్, సర్పంచ్ రమేష్‌నాయక్‌లు బుధవారం సమావేశమై మూలమలుపు వద్ద జరుగుతున్న ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అనంతరం రోడ్డుపైకి చేరుకొని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. జాతీయ రహదారి నిర్మాణ అసంపూర్తి పనుల కారణంగానే ఈ పరిస్థితి నెలకొని ఉన్నప్పటికీ ప్రమాదాల నివారణ గురించి ఆలోచించడం ప్రతి ఒక్కరి భాధ్యత అంటూ అధికారులు తీసుకునే చర్యలకు అక్కడి వారు కూడా సహకరించాలని కోరారు. అటు నర్సంపేట వైపు నుండి ఇటు మహబూబాబాద్ వైపు నుండి వచ్చే వాహనాల వేగాన్ని ఈ మూలమలుపు వద్ద తగ్గించినట్టయితే చాలా వారకు ప్రమాదాలు జరగవని నిరా ధరణకొచ్చిన వీరు ఆ దిశగా చర్యలకు సిద్దమయ్యారు. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేసేందుకు ఉపయోగించే విధంగా రోడ్డుపై రెండువైపులా డ్రమ్ములు ఏర్పాటు చేసారు. వీటి వల్ల మూలమలుపు సమీపంలోకి వచ్చే వాహనాల వేగాన్ని అదుపు చేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అశోక్‌కుమార్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ మూలమలుపు వద్ద రోడ్డుపైకి చొచ్చుకు వచ్చిన చిరువ్యాపారుల దుకాణాలను సర్పంచ్ సహకారంతో వెనకకు జరిపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదే విధంగా మూలమలుపు వద్ద నుండి ఊళ్లోకి వెళ్లే రోడ్డు లింక్ వద్ద సమానంగా లేక గుంతలు పడిన క్రమంలో అక్కడ మట్టిపోసి చదును చేయించనున్నట్లు తెలిపారు. జాతీయ రహదారి పరిస్థితిపై సంబంధిత అధికారయంత్రాంగం పట్టించుకోకున్నా స్థానిక అధికారులు చర యలకు ఉపక్రమించడం అభినందనీయమని చెప్పవచ్చు. ఇప్పటికైనా ఎన్‌హెచ్ అధికారులు మూల మలుపు వద్ద రోడ్డు సక్రమ నిర్మాణానికి చర యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.







## గోల్డ్ మెడల్ పొందిన వ్యక్తికి సన్మానం

*కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఇటీవల బంగారు పతకం పొందిన మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్రకమిటి సభ్యుడు రావుల రవిచందర్‌రెడ్డిని గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈమేరకు బుధవారం మహబూబాబాద్‌లోని రవిచందర్‌రెడ్డి స్వగృహానికి వెళ్లిన గోపా ప్రతినిధులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా సమ్మయ్యగౌడ్ మాట్లాడుతూ రవీందర్‌రెడ్డి గ్రామసర్పంచ్‌గా కొనసాగుతున్న తన సతీమణితో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. ఎన్నో సమాజిక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటున్న రవీందర్‌రెడ్డి తన ఆధ్వర్యంలో అనేక రక్తదాన శిబిరాలు నిర్వహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపా ప్రతినిధులు మోడెం రవీందర్, సమ్మెట వెంకన్న, గౌడ సంఘ నాయకులు చీకటి యాలాద్రి, పెద్దగోని వెంకటేశ్వర్లు, మోడెం రాజు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కులకు రక్షణ కల్పించాలి

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*



రాజ్యాంగ పరంగా ఆదివాసీలకు సంక్రమించిన హక్కులకు రక్షణ కల్పించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ డిమాండ్ చేసారు. గూడూరులో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలోని షెడ్యూల్డు ప్రాంతాలకు వర్తించే సర్వ హక్కులు సబ్‌ప్లాన్ ఏరియా ఆదవాసీగూడాలకు కూడా వర్తిస్తాయని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 275(1), 342(1)ల ప్రకారం గిరిజనుల అభివృద్ధి కొరకు కేంద్రం విడుదల చేస్తున్న నిధులు సబ్‌ప్లాన్ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు కూడా అమలు చేయాల్సి ఉంటుందన్నారు. అయితే రాష్ట్రంలో ఇందుకు విరుద్ధంగా జరుగుతున్నదన్నారు. జిల్లాలోని రెడ్యాల, ముత్యాలమ్మగూడెం, బొద్దుగొండ, మల్లన్నగూడెం, కొల్లాపురం, జగన్నాయకులగూడెం, టేకులగూడెం, గడ్డిగూడెంతో సహా మొత్తం 20 ఆదివాసీ గ్రామాలకు ఐటిడిఎ అధికారులు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ఇప్పటికైనా ఐటిడిఎ అధికారులు సబ్‌ప్లాన్ ప్రాంతంలోని ఆదివాసీ గుడాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, ఆ ప్రాంత గిరిజనులు స్వేచ్ఛగా జీవించే విధంగా, వారి వృత్తి, ఉపాధిహక్కులను రక్షించే విధంగా చర యలు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో పలువురు తుడుందెబ్బ నాయకులు పాల్గొన్నారు.

## వ్యాధులపై ఆశావర్కర్లు దృష్టి సారించాలి

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

దీర్ఘకాలిక వ్యాధులతో భాధపడుతున్న వారిపై ఆశ కార్యకర్తలు దృష్టి సారించి వారికి వైద్య సేవలు అందేలా చూడాలని డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ కోరారు. మండలంలోని భూపతిపేట రైతు వేదిక భవనంలో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు చెందిన ఆశ కార్యకర్తలకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా శిబిరాలను బుధవారం ముగించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిణి మాట్లాడుతూ వయోవృద్దుల గురించి వారు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆశ వర్కర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇచ్చిన శిక్షణలో తెలుసుకున్న వివరాల ప్రకారం విధులు నిర్వహించాలని కోరారు. మహిళల ప్రసవాలు, అంటువ్యాధుల నివారణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గర్భిణీలను నిర్దేశిత షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలకు తరలించాలని, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల అవగాహన కలిగించాలని కోరారు. వైద్యాధికారి సరోజ, టిఓటిలు మేరి, సక్రి, హేమలత, హెచ్ఇఓ లోక్యా, సూపర్‌వైజర్ గణేష్, ఎఎన్ఎంలు, గూడూరు, తీగలవేణి, కొత్తగూడ, గంగారం, తదితరులున్నారు.

## రైలు కింద పడి తీవ్రగాయాలు

*కేసముద్రం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

రైలు ఎక్కుతున్న క్రమంలో జారిపడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం మండల కేంద్రంలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కాజీపేటకు చెందిన రైల్వే ఉద్యోగి ఉదుత రంజిత్ కేసముద్రం-ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే పనులు పూర్తి చేసుకొని కాజీపేటకు వెళ్లేందుకు స్టేషన్‌లో రైలు ఎక్కుతున్న సమయంలో ప్రమాదవశాత్తు జారి రైలు కింద పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. రెండు కాళ్లకు గాయాలయ్యాయి. వెంటనే స్థానికుల సహాయంతో వైద్య చికిత్సకై వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## క్రిస్మస్ దుస్తులు పంపిణి చేసిన ఎమ్మెల్యే

*బయ్యారం, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని ప్రభుత్వం అందజేసిన నూతన వస్త్రాలను బయ్యారం మండలంలోని క్రిస్టియన్ కుటుంబాల వారికి ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియహరిసింగ్‌నాయక్ చేతుల మీదుగా పంపిణి చేసారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాల వారికి సమాన ప్రాధాన్యతను ఇస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలిపే విధంగా సిఎం కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇతర రా ష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. బిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసిన కెసిఆర్ దేశానికి దిశానిర్ధేశం చేయనున్నారన్నారు. ప్రజలందరు సిఎం కెసిఆర్‌కు సహకరించాలన్నారు. నూతన వస్త్రాల పంపిణి సందర్భంగా క్రిస్టియన్ సోదరులకు ఎమ్మెల్యే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీ చైర్మన్ అంగోతు బిందు, ఎంపిపి చేపూరి మౌనిక, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వైస్‌ఎంపిపి తాతా గణేష్, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ స్థలానికి హద్దుల ఏర్పాటు

*గూడూరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త*

గూడూరులో ఎస్సీ షాపింగ్‌కాంప్లెక్స్ నిర్మాణం కొరకు కేటాయించిన స్థలానికి సంబంధిత శాఖ అధికారుల ఆధ్వర్యంలో హద్దులు ఏర్పాటు చేసారు. విద్యావంతులైన దళిత నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధిని కల్పించే లక్ష్యంతో నాలుగు దశాబ్దాల క్రితం గూడూరు కేంద్రంగా షాపింగ్ కాంప్లెక్ ఏర్పాటు కొరకు ప్రస్తుతం అంగడి నిర్వహిస్తున్న స్థల సమీపంలో 5 గుంటల స్థలాన్ని ఎస్సీ కార్పోరేషన్ ఖరీదు చేసింది. పది గదులతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కొరకు పునాదులు కూడా వేసారు. అయితే ఆ తర్వాత పనులు ముందుకు సాగకపోవడంతో ఇప్పటి వరకు షాపింగ్ కాంప్లెక్స్ బేస్‌మెంట్‌కే పరిమితమై ఉంది. అప్పటి నుండి ఖాళీగా ఉన్న స్థలం విలువ క్రమంగా పెరుగుతున్న క్రమంలో అనా క్రాంతమయ్యే పరిస్థితులు ఉన్నాయని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఈ పరిస్థితిని పలు మార్లు ఎస్సీ కార్పోరేషన్



అధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లారు. దీనిపై 'ఎసీ స కారో ప్రేషన్ స్థలంపై నిర్లక్ష్యం' అన్న శీర్షికన మార్చి 5న వార్త ఒక కథనాన్ని ప్రచురించిన క్రమంలో దీనిపై స్పందించిన ఎస్సీ కార్పోరేషన్, స్థానిక రెవెన్యూ అధికారులు షాపింగ్‌కాంప్లెక్స్ స్థలంలో సంచార కుటుంబాల వారు వేసుకున్న గుడిసెలను తొలిగించి స్థలాన్నంతా శుభ్రం చేయించారు. త్వరలోనే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి చర్యలు చేపడతామని అప్పట్లోనే చెప్పినప్పటికీ మళ్లీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి...చందంగానే ఉండిపోయింది. కాగా ఇటీవల షాపింగ్ కాంప్లెక్స్ స్థలం పరిసరాల్లో గృహనిర్మాణాలు చేపట్టిన క్రమంలో మరోసారి స్థానికులు ఎస్సీ కార్పోరేషన్ అధికారులతో మాట్లాడారు. దీనిపై స్పందించిన ఎస్సీ కార్పోరేషన్ మహబూబాబాద్ జిల్లా ఇడి బాలరాజు గూడూరును సందర్శించి స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు. సర్వేయర్‌తో కొలతలు వేయించి 5 గుంటల స్థలానికి స్థానిక దళిత సంఘాల ప్రతినిధుల సహకారంతో మరోమారు స్థలానికి హద్దులు ఏర్పాటు చేసారు. ఆ స్థలంలో ఒక హెచ్చరిక ఫ్లెక్సీని కూడా ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఇడి బాలరాజు 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ స్థలంలో 5 గదుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేసిందని, వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తవుతుందని, ఆ తర్వాత నిర్మాణానికి శంకుస్థాపన చేపడతామని తెలిపారు. ఈలోపు ఈ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించేందుకు ఎవరు ప్రయత్నించిన చట్ట ప్రకారం చర్యలు తప్పవని అన్నారు.

# గర్భిణీ మహిళలకు ఆరోగ్య రక్షణకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్

**ప్రతి గర్భిణికి రెండు సార్లు కిట్‌లు**

**50 పడకల ఆయూష్ ఆసుపత్రి, 27 సబ్ సెంటర్‌లకు భవనాలు**

**67 పంచాయతీలకు నూతన భవన నిర్మాణంకు నిధులు**

**పంచాయతీ రోడ్ల మరమ్మత్తుకు 20 కోట్లు**

**ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావు**



**భూపాలపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

గర్భిణీ మహిళల ఆరోగ్య రక్షణకు తెలంగాణ ప్రభుత్వం కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ అనే నూతన పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, శాసనసభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి, ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఇతర ఉన్నతాధికారులతో కలసి 9 జిల్లాల్లో కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ పథకంను వర్చువల్ పద్దతిలో లాంచనంగా ప్రారంభించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఇల్లందు క్లబ్ హౌజ్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావుతో పాటు కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎంఎల్‌ఎలు గండ్ర వెంకటరమణారెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇతర అధికారులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కేసిఆర్ కిట్ల పథకం ప్రారంభించేందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 34 కోట్ల వ్యయంతో 6643 మందికి కేసిఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేయటం జరుగుతుందన్నారు. భూపాలపల్లి జిల్లాలో ఇటీవల కాలంలో 100 పడకల ఆసుపత్రిలో 23 మంది స్పెషలిస్ట్ వైద్యులను ఏర్పాటు చేశామని, ప్రభుత్వం మరో 50 పడకల ఆసుపత్రి, 27సబ్ సెంటర్‌లకు నూతన భవనాల నిర్మాణంకు నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు లేక ప్రవేట్ ఆసుపత్రులలో విపరీతమైన దోపిడి జరిగేదని, అధికంగా సిజేరియన్ ఆపరేషన్లు జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు కల్పించామని, అదనంగా 20 మాతాశిశు సంరక్షణ కేంద్రాలను నిర్మించామని, 11 వేల బెడ్‌లను అదనంగా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. జిల్లాలోని 67 గ్రామ పంచాయతి భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు అయ్యాయని, రోడ్ల నిర్మాణం, మరమ్మత్తుల కోసం 20 కోట్లు మంజూరు కాగా మరో 10 కోట్లు మంజూరు చేస్తామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ కింద రూ4.69 కోట్ల సబ్సిడితో 23 మొబైల్ టిఫిన్ వాహనాలను మంజూరు చేయగా పంపిణీ చేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జిల్లాపరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శ్రీరాం పాల్గొన్నారు.

# ఏనుమాముల పోలీస్ స్టేషన్ ప్రారంభం

**ప్రారంభించిన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**
**పాల్గొన్న కలెక్టర్ డా.గోపి, పోలీస్ కమిషనర్ ఎ.వి.రంగనాథ్, ఎమ్మెల్యే**



**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 21:**

వరంగల్ ఏనుమాముల ప్రాంతంలో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర గ్రామీణభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్యే అరూరి రమేష్, జిల్లా కలెక్టర్ డా.గోపి, పోలీస్ కమిషనర్ ఎ.వి రంగనాథ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపాలన విభాగం ప్రజలకు అందుబాటులో ఉండడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న జిల్లాలో మండలాలు డివిజన్లు గ్రామపంచాయితీలు అందులో భాగంగానే పోలీస్ స్టేషన్లో పెరుగుదల అన్నారు. జానాభా విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో మామూలు పోలీస్ డివిజన్ పరిధిలో నూతనంగా ఏనుమాముల పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జనాభా విస్తీర్ణం పెరగడంతో లా అండ్ ఆర్డర్ కు కష్టంగా ఉందని నూతనంగా ఏర్పాటు చేసిన ఏనుమాముల పోలీస్ స్టేషన్ తో ప్రజలకు సేవ చేయడం సులభతరమని అన్నారు. వరంగల్ ఏనుమాముల మార్కెట్ కి ఎంతో గొప్ప చరిత్ర ఉందని దీన్ని కాపాడటం మనందరి బాధ్యతగ స్వీకరించాలి. గతంలో ఉన్న పరిస్థితులకు ఇప్పటి పోలీస్ స్టేషన్లో పరిస్థితుల్లో ఎన్నో మార్పులు వచ్చాయని గత ప్రభుత్వాల హయాంలో పోలీసులకు కనీస వాహన సౌకర్యం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రతి పోలీస్ స్టేషన్ కి మన ప్రభుత్వం వాహన సదుపాయం, ఖర్చులకి నిధులను ఇస్తుందని తెలిపారు. హోమ్ గార్డ్ ల జీతాన్ని పెంచి వారి గౌరవాన్ని కాపాడారని గతంలో ఏదైనా కేసును చేదించటం లో ఎన్నో రోజులు పట్టేదని ఇప్పుడు ప్రతి కేసు త్వరగా పరిష్కారం అవుతున్నదని గుర్తు చేశారు. రైతుల సమస్యను తీర్చడానికి పోలీసులు ముందంజల్లో ఉండాలని రైతులు బాగు పడితేనే మనం రాష్ట్ర బాగు పడుతుందని ఇందుకోసం మన వంతు బాధ్యతను నిర్వర్తించాలని అన్నారు. ప్రజల మన్ననలు పొందడాని కి పోలీసులు కృషి చేయాలని, ప్రజల్లో స్నేహ పూర్వక సంబంధాలతో వ్యవహరించాలని సూచించారు. ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు పోలీసుల సేవలు వినియోగించుకోవాలని అసాంఘిక కార్యకలాపాలు ప్రభుత్వ నిషేధిత వ్యాపారాలు ఎలాంటివి జరిగినా పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**స్టేషన్ పరిధి:** ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలో వచ్చే గ్రామాలు రెడ్డిపాలెం, కారల్‌మార్క్స్ నగర్, ఏనుమాముల, ఎన్టీఆర్ నగర్, సుందరయ్య నగర్, బాలాజీ నగర్, గణేష్ నగర్, ఎస్సార్ నగర్ మణికంఠ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, సాయిగణపతి, లక్ష్మీగణపతి కాలనీ, ఏనుమాముల మార్కెట్, పైడిపల్లి, ఆరేపల్లి, కొత్తపేట్ ఉన్నాయి. ఈ స్టేషన్లో ఇన్స్పెక్టర్, ముగ్గురు ఏ.ఎస్.ఐ లు ఐదుగురు హెడ్ కానిస్టేబుల్లు 8 మంది కానిస్టేబుల్లు విధులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డిసిపి వెంకటలక్ష్మి, మామునూర్ ఏసీబీ ఏ. నరేష్ కుమార్, స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సారయ్య మార్కెట్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థుల భవిష్యత్‌కు కేసీఆర్ బంగారుబాట



**మంత్రి సత్యవతి రాథోడ్**

**ఖానాపురం, డిసెంబర్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర గిరిజన విద్యార్థుల ఉన్నత భవిష్యత్ కోసం బంగారు బాటలు వేస్తున్నారని గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి సత్యవధి రాథోడ్ అన్నారు. మండలంలోని అశోక్‌నగర్ సైనిక్ స్కూల్‌లో స్టేట్ కల్చరల్ ఫెస్ట్ ఇత్నోవా 2022ను ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ట్రైబల్ వెల్ఫేర్‌ల నుండి 1600ల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇట్టి విద్యార్థులు స్పోర్ట్స్ కల్చరల్ కళలను ప్రతిబింబించారు. విద్యార్థులు నిర్వహించిన యూత్ పార్లమెంట్ అందరిని ఆకట్టుకుంది. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ విద్యార్థులందరికి తల్లిగా ఆశిస్సులు అందిస్తున్నానని అన్నారు. సీఎం కేసిఆర్ విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నాడని దేశానికే తలమానికంగా గిరిజన పాఠశాలలు ఉన్నాయని తెలంగాణ ఏర్పడక ముందు ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు 91 ఉండగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 186 అయ్యాయని త్వరలోనే జిల్లాకు స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో 1100 గురుకులాలు ఉంటే అందులో 186 ట్రైబల్ వెల్ఫేర్ స్కూళ్లు ఉన్నాయని అన్నారు. గిరిజనుల కొరకు ఆహర్నిషలు కృషి చేస్తూ వారి అభ్యున్నతిపై పాటుపడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రిజర్వేషన్ల పెంపుతో ఎన్ఐటి ఐఐటి, ఎంబిబిఎస్‌లో గిరిజన విద్యార్థులు అధిక సీట్లు సాధించారని అన్నారు. గురుకుల పాఠశాలలో సీటు సాధిస్తే జీవితంలో స్థిరపడినట్లేనని అన్నారు. కేసిఆర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలనా అన్నారు.

నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణను కూడా అలవర్చుకోవాలని విద్యార్థులను కోరారు. సీఎంఆర్‌ఎఫ్ నిధుల నుండి 15లక్షల నిధులను పాఠశాల అభివృద్ధికై మంజూరి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో 8 గురుకులాలతో పాటు ట్రైబల్ వెల్ఫేర్ సైనిక్ స్కూల్ ఏర్పాటు, అప్‌గ్రేడేషన్‌తో నర్సంపేటను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని అన్నారు. సైనిక్ స్కూల్ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, కలెక్టర్ గోపి, ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీను, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, వైస్ ఎంపిపి ఉమా ఉపేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, సైనిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఐటిడిఎ పీవో అంఖిత్, ఆర్సీవో వెంకన్నతో పాటు సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పార్టీ భలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

**బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్**

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

పార్టీ భలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుదవారం హనుమకొండ జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన జిల్లా పదాదికారులు, డివిజన్/ మండల అధ్యక్షులు, ఇంచార్జిల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి నాయకులు, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాలను ప్రారంభించారు. ఈ సమావేశంలో జాతీయ కర్యవర్గ సభ్యులు హాజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసిఆర్ వైఫాల్యులు అనేకం ఉన్నాయి. వాటిని మనం ప్రజలకు చేప్తే చాలు. మనల్ని ప్రజలు నమ్ముతున్నారన్నారు. బిజెపి మాత్రమే కేసిఆర్‌ను ఒడించగలదు అని అనుకుంటున్నారన్నారు. ప్రజా సమస్యల మీద కేసిఆర్ ఏన్నాడూ ఆల్ పార్టీ మీటింగ్ పెట్టలేదు. కేసిఆర్‌ది రాజరిక పాలన. ఆయన అనేక అస్త్రాలు మనకు ఇస్తున్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకొని వెళ్ళాలి. సమస్యలు పట్టించుకోకుండా అధికార మధం.. అహంకారంతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారన్నారు. వారు చేసే తప్పులే మనకు అస్త్రాలు. అవి కేసిఆర్ మనకు అందించారు. రైతులకు రుణమాఫి ఇవ్వని కేసిఆర్ రైతులకు నేనే చాంపియన్ అని దేశమంతా చెప్పుకొని తిరుగుతున్నారన్నారు. పెన్షన్లు రెండు నెలలు పెండింగ్‌లో ఉన్నాయని కరెంటు బిల్లులు పెంచడం కాదు. బైమంత్ ఉన్న బిల్లులను నెల నెలా వసూలు చేస్తున్నారు. కేసిఆర్ ప్రత్యక్షంగా పన్నులు వేయరు. పరోక్షంగా వసూలు చేస్తారు. గుజరాత్‌లో ఆరుసార్లు అధికారం చెల్లాయించిన తరువాత ఏడవసారి బంపర్ మెజారిటీతో మోదిని గుజారత్ ప్రజలు ఆశీర్వదించారు. బిజెపికే అండగా నిలిచారు. దేశమంతా ప్రజల చూపు బిజెపి వైపు ఉందన్నారు. వంద కార్యక్రమాలు చేపట్టడం కంటే ఒక్క కార్యక్రమం ప్రభావితం చేసేలా ఉండాలన్నారు. మాజీ ఎంపి బూర నర్సయ్య మాట్లాడుతూ బూతుల్లో ఉండే కార్యకర్తలకు కసి ఉండి ఇదినా పార్టీ అని పని చేస్తే కేసిఆర్ వెయ్యి కోట్లు ఖర్చు చేసిన గెలుపు మనదే అవుతుందన్నారు. ఉచిత కరెంటు ఇవ్వకుండా మందు మధ్యం పంచకుండా పైసలు పంచుకుండా ఏడో సారి కూడా బిజెపి గుజరాత్‌లో అధికారం చేపట్టిందన్నారు. సమావేశంలో జిల్లా ఇంచార్జి డాక్టర్ వి.మురళీధర్‌గౌడ్, మాజీ మంత్రి విజయరామారావు, మాజీ ఎమ్మెల్యేలు మర్తినేని దర్మరావు, మొలుగూరి బిక్షపతి, రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, కన్నెబోయిన రాజయ్య, డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి, గురుమూర్తి, శివకుమార్, కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణరావు, జిల్లా నాయకులు తాల్లపల్లి కుమారస్వామి, కందగట్ల సత్యనారాయణ, ముత్తిరెడ్డి కేశవరెడ్డి, ప్రసాద్, రతన్ తదితరులు పాల్గొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ భలోపేతం కొరకు చేపట్టాల్సిన కార్యక్రమాలు, సంస్థాగత విషయాలు , జాతీయ పార్టీ, రాష్ట్ర పార్టీ నిర్దేశించిన కార్యక్రమాల గురించి నాయకులు దిశా నిర్దేశం చేశారు.

